తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం





సంపుటి :03, సంచిక :54 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, మంగళవారం ఆగస్టు 19, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

# మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదు

- బిసి రిజర్వేషన్లు అడ్డుకునేందుకు ఇదో సాకు
- రాహుల్‌తో రాజకీయ వైరం ఉంటే తేల్చుకోండి
- బిసి రిజర్వేషన్లు మాత్రం అడ్డుకోవడం సరికాదు
- సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి శంకుస్థాపనలో సిఎం





**హైదరాబాద్,ఆగస్ట్18(తెలుగు వెలుగు):** బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమే లక్ష్యంగా ముస్లిం పేరుతో వాదనలు సృష్టిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మైనార్టీల రిజర్వేషన్లు ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్ ఎలా అమలులో ఉన్నాయో కేంద్రం పరిశీలించాలని, అక్కడ తొలగించే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీపై కోపం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవచ్చని, కేసులు పెట్టవచ్చని.. కానీ, ఆయన నమ్మిన బీసీ సాధికారత సిద్ధాంతాన్ని దెబ్బతీయొద్దని మిగతా2లో...




# ప్రధాని మోడీతో శుభాంశు శుక్లా భేటీ

- గగన్యాన్ తదితర అంశాలపై చర్చించామని మోడీ ట్వీట్


**న్యూఢిల్లీ,ఆగస్ట్18(తెలుగు వెలుగు):** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం యాత్రను పూర్తి చేసుకుని స్వదేశానికి చేరుకున్న భారత వ్యోమగామి శుభాంశు శుక్లా సోమవారం ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ- అయ్యారు. ఈ సందర్భ ంగా శుభాంశు తన రోదసి ప్రయాణ విశేషాలను ప్రధానితో పంచుకున్నారు. యాత్ర విజయవ ంతంపై మోదీ ఆయన్ను అభినందిం చారు. శు భాంశు శుక్లాతో సంభాషణ గొప్పగా సాగింది. అంతరిక్షంలో ఆయన అనుభవాలు, శాస్త్ర సాంకేతిక రంగాల్లో పురోగతి, భారత్‌కు చెందిన ప్రతిష్ఠాత్మక 'గగన్‌యాన్' మిషన్ సహా అనేక అంశాలపై చర్చించాం. రోదసిలో శుభాంశు సాధించిన ఘనత పట్ల యావత్ దేశం గర్విస్తోం దని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా మిగతా2లో...

# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం

- అర్ధరాత్రి రథానికి విద్యుత్ షాక్
- ఘటనాస్థలంలో ఐదుగురు..చికిత్స పొందుతూ ఒకరు మృతి
- ఘటనపై విచారణకు ఆదేశించిన ప్రభుత్వం
- 5లక్షల చొప్పన ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం
- ఘటనపై విచారం వ్యక్తం చేసిన మంత్రి శ్రీధర్ బాబు
- ఘటన దురదృష్టకమన్న కెటిఆర్, కవిత



**హైదరాబాద్,18(తెలుగు వెలుగు):** రామంతాపూర్ గోకులే నగర్లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు విషాదం నింపింది. ఇందులో మొత్తం ఆరురుగు దుర్మర ణం చెందారు. రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. కృష్ణాష్టమి కారణంగా ఆదివారం రాత్రి ఊరేగిం పు చేపట్టారు. రథాన్ని లాగుతున్న వాహనం మరమ్మతుకు గురికావడంతో దాన్ని పక్కన నిలిపివేశారు. అనంతరం యువకులు రథాన్ని చేతులతో లాగుతూ ముందుకు మిగతా2లో...



# జగన్‌కు రాజ్‌నాథ్ సింగ్ ఫోన్ కాల్..

- తమకే సపోర్ట్ ఇవ్వాలని రిక్వెస్ట్

**న్యూఢిల్లీ,ఆగస్ట్18(తెలుగు వెలుగు):**ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫోన్ చేశారు. ఉప రాష్ట్రపతి ఎన్నిక మిగతా2లో...

# ఓబుళాపురం మైనింగ్ కేసు

మరోమారు సబితకు హైకోర్టు నోటీసులు



2లో

# ఇదో చెత్త సర్కార్

## ప్రభుత్వంపై కెటిఆర్ ఆగ్రహం



**హైదరాబాద్,18(తెలుగు వెలుగు):** తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు పనితీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయని మండిపడ్డారు. వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 'ఇదొక 'చెత్త' సర్కారు..!. రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలతో హైదరాబాద్ నగరం, రాష్ట్రంలోని ఇతర పట్టణాలు కంపుకొడు తున్నాయి. ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు- దవాఖానలు రోగులతో కిటకిటలాడుతున్నాయి.' మిగతా2లో...

# ప్రధాని మోడీతో రాధాకృష్ణన్ భేటీ



**న్యూఢిల్లీ,ఆగస్ట్18(తెలుగు వెలుగు):** మహారాష్ట్ర గవర్నర్, ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని మిగతా2లో...



# భారతీయ చిత్రనిర్మాణ కేంద్రంగా హైదరాబాద్

## అవార్డు పొందిన సినీ ప్రముఖులకు సిఎం సన్మానం

**హైదరాబాద్,ఆగస్ట్18(తెలుగు వెలుగు):** భారతీయ సినిమా నిర్మాణానికి కేంద్రంగా హైదరాబాద్‌ను నిలపాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు.. సినిమా రంగం ప్రోత్సాహకానికి అవసరమైన చేయూతను మిగతా2లో...

# 2040 నాటికి చంద్రుడిపై అడుగు

- జాబిల్లిపై త్రివర్ణ పతాకం ఎగరవేస్తాం
- లోక్‌సభలో శుభాంశు శుక్లాపై మంత్రి వెల్లడి
- బీహార్‌పై చర్చించాలంటూ విపక్షాల వాకౌట్



**న్యూఢిల్లీ,ఆగస్ట్18(తెలుగు వెలుగు):** భారత్ సొంతంగా చేపట్టే అంతరిక్ష యాత్రలో 2040లో భారత వ్యోమగామి చంద్రుడిపై అడుగుపెట్టి త్రివర్ణ పతకాన్ని ఎగరవేసి వికసిత్ భారత్ ఖ్యాతిని చాటుతారని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ అన్నారు. ఈ మేరకు లోక్‌సభలో ప్రసంగించారు. శుభాంశు శుక్లా యాత్ర విజయవంతం కావడంతో పలు అంశాలను ఆయన ప్రస్తావించారు. ఇందులో భాగంగా 2026లో మానవరహిత అంతరిక్ష యాత్ర చేపట్టడానికి భారత్ చర్యలు తీసుకుంటుందని.. 'వ్యోమిత్ర' అనే రోబోతో మిగతా2లో...

# అధునాతనంగా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

- గచ్చిబౌలి కార్యాలయానికి 18న సిఎం శంకుస్థాపన
- అత్యుత్తమ సేవలు అందించడమే లక్ష్యమన్న పొంగులేటి



**హైదరాబాద్,ఆగస్ట్18(తెలుగు వెలుగు):** రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి స్టాంప్స్ రిజిస్ట్రేషన్ల శాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలు చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సంస్కరణల వల్ల ప్రజలకు ఇప్పటికే పలు మెరుగైన మిగతా2లో...

## ప్రధాని మోడీతో శుభాంశు శుక్లా భేటీ

(మొదటి పేజీ తరువాయి)

జూన్ 25 నుంచి జులై 15 వరకు శుభాంశు శుక్లా తన బృందంతో కలిసి 'ఐఎస్ఎస్' యాత్ర నిర్వహించిన విషయం తెలిసిందే. దీని కోసం శిక్షణ పొందుతూ ఏడాదిగా ఆయన అమెరికాలో ఉన్నారు. ఆదివారం తెల్లవారుజామున భారత్‌కు తిరిగొచ్చారు. శుభాంశు అంతరిక్ష యాత్ర విజయవంతంపై లోక్‌సభలో ప్రత్యేకంగా చర్చించారు.

## జగన్‌కు రాజ్‌నాథ్ సింగ్ ఫోన్ కాల్..

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో ఎన్డీయే ప్రభుత్వం ప్రకటించిన అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతివ్వాలని కోరారు. వచ్చే నెల 9వ తేదీన ఉప రాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. ఎన్డీయే కూటమి ఎస్‌పీ రాధాకృష్ణణ్‌ను అభ్యర్థిగా ప్రకటించింది. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి కూడా నేడో రేపో అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉంది. ఉప రాష్ట్రపతిని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని ఎన్డీయే భావిస్తోంది. ఈ క్రమంలోనే పోటీ లేకుండా చూసేందుకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు పలువురు విపక్ష నేతలకు రాజ్‌నాథ్ సింగ్ ఫోన్ చేసి మాట్లాడారు. వాళ్ల నుంచి సానుకూలంగా స్పందన వచ్చినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే జగన్‌కు రాజ్‌నాథ్ సింగ్ కాల్ చేసి మద్దతు కోరారు. ఈ అంశంపై పార్టీ నేతలతో చర్చించి నిర్ణయం చెబుతానని జగన్ బదులిచ్చినట్లు సమాచారం.

## ప్రధాని మోడీతో రాధాకృష్ణన్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

సోమవారంనాడు కలుసుకున్నారు. ఎన్డీయే సమావేశాల్లో పాల్గొనేందుకు, పలువురు నేతలను కలుసుకునేందుకు రాధాకృష్ణన్ ఢిల్లీకి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాని మోడీని కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఆయనకు నా అభినందనలు తెలియజేశాను. సుదీర్ఘ ప్రజా సేవ, అనుభవంతో ఆయన దేశ కీర్తిని పెంచారు. అదే అంకితభావంతో దేశానికి సేవలు కొనసాగించాలని కోరుకుంటున్నాను అని మోడీ ట్వీట్ చేశారు.

## 2040 నాటికి చంద్రుడిపై అడుగు

(మొదటి పేజీ తరువాయి)

ఆ యాత్రను చేపట్ట బోతున్నామని వెల్లడించారు. ఆ తర్వాత 2027లో భారత్ నేతృత్వంలో తొలి మానవ అంతరిక్ష యాత్ర నిర్వహించనున్నట్లు- పేర్కొన్నారు. 2035కల్లా మనకూ సొంత అంతరిక్ష స్టేషన్ ఉంటుందన్నారు. 2040లో భారత వ్యోమగామి చంద్రునిపై సగర్వంగా భారత జెండా ఎగరేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. 2014లో ప్రధానిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మోదీ అంతరిక్ష సంస్కరణలను చేపట్టారన్నారు. లోక్‌సభలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ భారత వ్యోమగామి శుక్లా గురించి ప్రసంగిస్తున్న సమయంలో ప్రతిపక్షాలు బిహార్ ఓటరు జాబితాలో సవరణలను వ్యతిరేకిస్తూ..నినాదాలు చేశారు. శుక్లాపై ప్రసంగం పూర్తికాక ముందే సభ నుంచి వాకౌట్ చేయడం గమనార్హం. ప్రతిపక్షాల తీరును ఎన్డీఏ నేతలు తీవ్రంగా విమర్శించారు. దేశం అభివృద్ధి చెందడం, ముందుకు వెళ్లడం ప్రతిపక్షాలకు ఇష్టం లేదని అందుకే ఈ విధంగా ప్రవర్తిస్తారని..ఇది ఏమాత్రం అమోదయోగ్యం కాదని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ విమర్శించారు. కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ మాత్రం సోషల్ మీడియా వేదికగా శుక్లా ఘనతను ప్రశంసించారు. ఆయన అంతరిక్ష యాత్ర దేశానికి గర్వ కారణమని కొనియాడారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో(ఐఎస్ఎస్) ఆయన.. మానవాళికి ప్రయోజనం కలిగించే అనేక ప్రయోగాలను నిర్వహించారన్నారు. సమావేశం మధ్యలో విపక్ష ఎంపీలు నినాదాలు చేయడంపై స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. సభల్లో ప్రతిపక్ష నేతలు అర్థవంతమైన ప్రశ్నలు అడిగితే ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది కానీ ఇలా కాదని చురకలు అంటించారు. సభను మధ్యలో నిలిపివేసేలా నిరసనలు చేపట్టడం సరైన చర్య కాదన్నారు.

## ఓబుళాపురం మైనింగ్ కేసు

### • మరోమారు సబితకు హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్,ఆగస్ట్18(తెలుగు వెలుగు):** మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఐఏఎస్ కృపానందానికి తెలంగాణ హైకోర్టు నోటీ-సులు జారీ చేసింది. ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో వీరిద్దరిని నిర్దోషులుగా తేల్చుతూ నాంపల్లి సీబీఐ కోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టులో సీబీఐ పిటిషన్ దాఖలు చేసింది. ఈక్రమంలో కౌంటర్ దాఖలు చేయాలని ఉన్నత న్యాయస్థానం సబితా ఇంద్రారెడ్డి, కృపానందాన్ని ఆదేశించింది. విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది. ఓబుళాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు మే నెలలో తుది తీర్పు వెలువరించింది. 15 ఏళ్ల పాటు- సుదీర్ఘ విచారణ అనంతరం ఈ కేసులో మొత్తం ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో ప్రధాన నిందితులైన గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, మెఫజ్ అలీఖాన్, గనుల శాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్‌ను దోషులుగా నిర్ధారిస్తూ శిక్షలు ఖరారు చేసింది. గాలి జనార్దన్‌రెడ్డి సహా నలుగురికి ఏడేళ్ల పాటు- జైలు శిక్ష ఖరారు చేసింది. అలాగే, దోషులకు రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీకు రూ.2 లక్షలు జరిమానా విధించింది. ఈ కేసులో అప్పటి గనుల శాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డికి ఉపశమనం లభించింది. ఆమెతో పాటు- అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శి కృపానందంను సీబీఐ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. మరోవైపు ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నలుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు ఇటీ-వల బెయిల్ మంజూరు చేసింది. గాలి జనార్దనరెడ్డితో పాటు , ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్‌కు బెయిల్ ఇచ్చింది.

## ఇదో చెత్త సర్కార్

(మొదటి పేజీ తరువాయి)

అని కేటీఆర్ పేర్కొన్నారు. 'బీఆర్ఎస్ హయాంలో వర్షాకాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖలు సమీక్షా, సమన్వయ సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలు చేపట్టేవి. కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదు. ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే పాలకులు మాత్రం 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూళ్లలో బిజీగా ఉన్నారు..!' అంటూ కాంగ్రెస్ సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు.

## భారతీయ చిత్రనిర్మాణ కేంద్రంగా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

అందిస్తామని ఆయన తెలిపారు. 71వ జాతీయ ఫిల్మ్ అవార్డుల్లో వివిధ విభాగాల్లో ఎంపికైన సినీ ప్రముఖులు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో సోమవారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిశారు. సినిమా పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లను సినీ ప్రముఖులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవార్డు గ్రహీతలైన భగవంత్ కేసరి సినిమా డైరెక్టర్ అనిల్ రావిపూడి, హను మాన్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, హను మాన్ సినిమాకు విజువల్ ఎఫెక్ట్ కు సంబంధించి వెంకట్, శ్రీనివాస్, టీమ్ సభ్యులు, ఫైట్ మాస్టర్స్ నందు, పృథ్వీ, బేబి సినిమా డైరెక్టర్ సాయి రాజేశ్, సింగర్ రోహిత్ లను సన్మానించారు. మరిన్న మంచి చిత్రాలురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. కార్యక్రమంలో హను మాన్ సినిమా నిర్మాతలు చైతన్య రెడ్డి, నిరంజన్ రెడ్డి, బేబి సినిమా నిర్మాత ఎస్కేఎన్, భగవంత్ కేసరి నిర్మాత గారపాటి సాహు తదితరులు పాల్గొన్నారు.

## మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలు ముందుకు రావడం రాహుల్ గాంధీ లక్ష్యమని, ఆ సూచనలను అమలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారన్నారు. పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు మైనింగ్ లీజుకు ఇచ్చాయని విమర్శించారు. గతంలో ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలపాలని చూశారని దుయ్యబట్టారు. చరిత్ర స్ఫూర్తి కోటను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. భవిష్యత్తు తరాలు స్ఫూర్తి పొందేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. గాంధీ కుటుంబం దేశానికి గొప్ప వరం. శాంతితో యుద్ధాన్ని గెలవవచ్చు అని గాంధీ నిరూపించారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణాలర్పించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సోనియాగాంధీ పదవులు త్యాగం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు ఆ కుటుంబం గొప్ప నాయకత్వాన్ని అందించింది. ప్రపంచ వ్యాప్తంగా భారత్‌ను గుర్తించినట్లే.. గాంధీ కుటుంబాన్ని గుర్తిస్తున్నారు. ఆ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మన ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శం అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సర్దార్ సర్వాయి పాపన్నకు సముచిత గౌరవం ఇవ్వడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. హుస్నాబాద్‌లోని పాపన్న కోటను లీజుకు ఇచ్చిందని, తాము అయితే ఆ కోటను సంరక్షించడానికి చర్యలు ప్రారంభించామని వెల్లడించారు. హుస్నాబాద్ నుంచి పొన్నం ప్రభాకర్‌ను పోటీ- చేయించడం కూడా అదే భావనలోనుంచే జరిగిందని అన్నారు. గాంధీ కుటుంబాన్ని దేశానికి గొప్ప వరంగా అభివర్ణిస్తూ.. వారిచ్చే హామీ శిలాశాసనం లాంటిదేనని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ సూచించినట్లు-గా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ దిశగా రాష్ట్రవ్యాప్తంగా కుల గణనను నిబద్ధతతో పూర్తి చేసామని, తాము చేసిన సర్వేలో తప్పు ఎక్కడ ఉందో చూపించమని అసెంబ్లీలోనే సవాల్ చేశామని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్ల అమలుకు సంబంధించి తీసుకున్న రాజకీయ, న్యాయ చర్యలను సీఎం వివరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రపతికి పంపినప్పటికీ అది ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉందని చెప్పారు. తాము తెచ్చిన ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపించారని, కేంద్ర స్థాయిలో దానికి ఆమోదం వచ్చేలా చూడాల్సిన కేంద్ర నేతలు వాదనలతో కాలం గడుపుతున్నారని ఆక్షేపించారు. 2018లో కేసీఆర్ ప్రభుత్వం చేసిన చట్టమే ప్రస్తుతం 50 శాతం దాటి రిజర్వేషన్లు ఇవ్వడంలో అడ్డంకిగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా మత ప్రాతిపదికన ఏ రిజర్వేషన్లు ఉండవని స్పష్టం చేశారు. తాము పంపిన బిల్లు గానీ, ఆర్డినెన్స్ గానీ మతాధారిత రిజర్వేషన్లను ప్రతిపాదించలేదని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకెళ్లారు. ఈ క్రమంలో రథానికి విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో రథం లాగుతున్న తొమ్మిది మందిలో ఐదుగురు అక్కడిక్కకడే మృతిచెందగా.. నలుగురు తీవ్రగాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇందులో ఒకరు చికిత్స పొందుతూ మృతిం చెందారు. ఈ ఘటనతో రామంతపూర్‌లో ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనతో ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైన స్థానికులు వెంటనే తేరుకొని ప్రాథమిక చికిత్స చేపట్టి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఐదుగురు మృతిచెందినట్లు- వైద్యులు ధ్రువీకరించారు. మరో నలుగురిని స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. మృతిచెందిన వారిలో కృష్ణయాదవ్ (21), సురేశ్ యాదవ్(34), శ్రీకాంత్‌రెడ్డి(35), రుద్రవికాస్(39), రాజేంద్రరెడ్డి(45)తో పాటు- మరొకరు ఉన్నట్లు- గుర్తించారు. వారి మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గన్‌మెన్ శ్రీనివాస్ సైతం ఉన్నట్లు సమాచారం. రామంతాపూర్ ఘనటలో మృతిచెదిన బాధితులకు ప్రభుత్వం రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. అయితే ఈ ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరో 100 మీటర్లలో శోభాయాత్ర ముగుస్తుందనగా ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తున్నామని.. గాయపడిన వారి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. కేబుల్ వైర్ ద్వారా కరెంట్ సరఫరా జరిగి ఈ ప్రమాదం జరిగినట్లు- అధికారులు చెబుతున్నారని అన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేశారు. దర్యాప్తు నివేదిక వచ్చాక బాధ్యతలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రేటర్ హైదరాబద్‌లో కేబుల్ వైర్లు, కరెంటు తీగలపై స్పెషల్ డ్రైవ్ కు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. నలుగురిలో చికిత్స పొందుతూ.. ఒక వ్యక్తి మృతిచెందినట్లు- వైద్యులు వెల్లడించారు. ఉప్పల్ రామంతపూర్ గోకులే నగర్లో జరిగిన దుర్ఘటన గురించి విని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా జరిగిన ఊరేగింపులో విద్యుత్ షాక్‌తో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని తెలిపారు. ఈ విషాదంలో కృష్ణ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, సురేష్ యాదవ్, రుద్ర వికాస్, రాజేంద్ర రెడ్డిలు మరణించడం హృదయ విదారకం ఘటన అని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు- ప్రకటించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు- చెప్పుకొచ్చారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని అన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు- చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేటీ-ఆర్ సూచించారు. రామంతాపూర్ గోకులే నగర్లో వైభవంగా సాగుతోన్న శ్రీకృష్ణుడి శోభాయాత్రలో విద్యుత్ షాక్‌తో ఐదుగురు భక్తులు మృతి చెందడం అత్యంత విషాదకరమని ఎమ్మెల్సీ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు- ఆమె ప్రకటించారు. ప్రమాదంపై ప్రభుత్వం దర్యాప్తు జరిపించి భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన వారి కుటు-ంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు. గాయపడిన నలుగురికి మెరుగైన చికిత్స అందించాలని కవిత సూచించారు.

## అధునాతనంగా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

(మొదటి పేజీ తరువాయి)

సేవలు అందుతున్నాయని, భవిష్యత్తులో అత్యుత్తమ సేవలు అందించడానికి వీలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా అవసరమైన చోట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరించి ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మించబోతున్నామని వెల్లడించారు. ఈ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు- దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు. మొదటి దశలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి నాలుగు జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 సమీకృత భవనాల పరిధిలోకి తీసుకురాబోతున్నామని తెలిపారు. రంగారెడ్డి ఆర్వో ఆఫీస్, గండిపేట, షేర్‌లింగంపల్లి, రాజేంద్రనగర్ నాలుగు ఆఫీసులను గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంగా నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యాలయం ఒక రోల్ మోడల్ గా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ భవనానికి ఈనెల 20వ తేదీన శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. శంకుస్థాపనకు సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం నాడు అధికారులతో మంత్రి గారు సమీక్షించారు. అబ్దుల్లాపూర్, పెద్ద అంబర్ పేట్, హయత్‌నగర్, వనస్థలిపురం నకు సంబంధించి కోహెడ్ లో, మహేశ్వరం, ఇబ్రహింపట్నం, శంషాబాద్‌కు సంబంధించి మహేశ్వరం మండలంలోని మంకాల్ లో, ఆర్వో మేడ్చల్, కుత్బుల్లాపూర్, కీసర, శామీర్‌పేట్ కు సంబంధించి కండ్లకోయలో ఉప్పల్, నారపల్లి, కాప్రా, ఘట్‌కేసర్, మల్కాజ్‌గిరికి సంబంధించి బోడుప్పల్ లో బంజారాహిల్స్, ఎస్.ఆర్. నగర్, గోల్కొండకు సంబంధించి బంజారాహిల్స్‌లో, ఆజంపూరా, చార్మినార్, దూద్‌బౌలి సంబంధించి మలక్‌పేటలో ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని మరో పదమూడు సబ్ రిజిస్టార్ కార్యాలయాల కోసం నాలుగు చోట్ల ఇంటిగ్రేటెడ్ భవనాల కోసం స్థలాలను గుర్తించాలని ఆయా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ప్రజల సమయాన్ని ఆదా చేసే విధంగా పారదర్శకంగా, అవినీతి రహితంగా సేవలు అందించేలా రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తీసుకువచ్చిన స్లాట్ బుకింగ్ విధానం విజయవంతంగా అమలవుతుందన్నారు. రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏప్రిల్ 10వ తేదీ నుంచి దశల వారీగా జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని ఇప్పటి వరకు దాదాపు మూడు లక్షల స్లాట్ బుకింగ్‌లు నమోదయ్యాయని తెలిపారు. రిజిస్ట్రేషన్ శాఖను తమ ప్రభుత్వం ఒక ఆదాయ వనరుగా చూడడం లేదని, ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్లాట్ బుకింగ్ ద్వారా ప్రజల సమయాన్ని ఎంతో ఆదాచేశామని , మరింత వేగవంతంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగేలా ఈ- ఆధార్ విధానాన్ని తీసుకురాబోతున్నామని ఇప్పటికే ఈ విధానాన్ని నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలవుతుందని త్వరలో అన్ని కార్యాలయాల్లో అమలు చేస్తామని వివరించారు.

## కోటిమందికి ఎఐ ఆధారిత పౌరసేవలు

### 2027 నాటికి సాకారమయ్యేలా కృషి

### ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్,ఆగస్ట్18(తెలుగు వెలుగు):** 2027 నాటికి ఏఐ ఆధారిత పౌర సేవలను కోటి మంది ప్రజలకు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. 'ఏఐ - లెడ్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ - ఛాంపియన్స్ కాటలిస్ట్స్ ప్రోగ్రామ్' పేరిట ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్(ఐటీ- శాఖ) ఆధ్వర్యంలో ప్రభుత్వాధికారులకు జూబ్లీహిల్స్ లోని డా.ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇన్స్టిట్యూట్ లో మూడ్రోజుల పాటు- నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తమది సమస్య వచ్చిన తర్వాత స్పందించే ప్రభుత్వం కాదన్నారు. ముందుగానే ఊహించి పరిష్కరించే చురుకైన, పారదర్శకమైన, ముందుచూపున్న ప్రభుత్వమన్నారు. ఏఐ సహకారంతో ప్రజలు అడగకుండానే వారి ముంగిటకు పౌర సేవలను చేర్చే సరికొత్త తెలంగాణను నిర్మించాలన్నదే తమ సంకల్పమన్నారు. ఈ కొత్త తెలంగాణ 5 బిలియన్ డాలర్ల ఏఐ ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా మారుతుందని, వేలాది ఉద్యోగాలను సృష్టిస్తుందని వివరించారు. 'ఏఐ క్యాపిటల్ ఆఫ్ ది గ్లోబ్‌గా తెలంగాణ'ను తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో ఏఐ సిటీ-, ఏఐ యూనివర్సిటీ-, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ ను అందుబాటు-లోకి తేబోతున్నామని చెప్పారు. దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్ ఛేంజ్ ను ప్రారంభించి ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచామన్నారు. ఇదే స్ఫూర్తితో 20 ప్రభుత్వ శాఖలకు చెందిన 300 రకాల పౌర సేవలను ఏఐ ఆధారిత ఎ÷-లాట్ ఫాంపై అందించేందుకు చర్యలు తీసుకుంటు-న్నామన్నారు. ఇందుకోసం ఆయా శాఖల నుంచి 250 మంది అధికారులను ఎంపిక చేసి... ఏఐ వినియోగంపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. వీరికి మూడు నెలల పాటు- ఏఐ నిపుణులు మెంటార్లుగా వ్యవహరించి మార్గదర్శకత్వం చేస్తారని వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, డిప్యూటీ- సెక్రెటరీ భవేష్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
మంగళవారం, 19 ఆగస్టు 2025



## శ్రావణ సోమవారం సందర్భంగా సిద్దేశ్వర ఆలయములో ప్రత్యేక పూజలు

● భక్తులకు అన్నదానం చేసిన ఆలయ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్టు 18:** జహీరాబాద్ మున్సిపల్ పరిధిలో ప్రసిద్ధిగాంచిన సిద్దేశ్వర స్వామి మందిరంలో శ్రావణ సోమవారం సందర్భంగా వేలాది మంది భక్తులు పూజలు చేశారు. పూజల అనంతరం ఆలయ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ భక్తులకు అందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమములో ఆయన సతీమణి తో పాటు, పూజారి తదితరులు భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు.



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్టు 18:** జహీరాబాద్ పట్టణంలో గల అల్గోల్ చౌరస్తాలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. నిరంకుషత్వాన్ని ఎదిరించిన ఆత్మగౌరవ ప్రతీక బహుజన ప్రజారాజ్య స్థాపకుడు బహుజన రాజ్యాధికార పోరాట యోధుడని నేతలు కొనియాడారు. ఈ జయంతి వేడుకల్లో శ్రీనివాస్ గౌడ్, మురళీకృష్ణ గౌడ్ ,విట్టల్ గౌడ్ , వి. ప్రభాకర్ గౌడ్, మాణిక్ ప్రభు గౌడ్ ,జయ ప్రకాష్ గౌడ్ ,యం .శ్రీనివాస్ గౌడ్, నరసింహ గౌడ్ ,హనుమ గౌడ్ ,రంగయ్య గౌడ్ ,లక్ష్మణ్ గౌడ్ ,గణేష్ గౌడ్ ,రాజు గౌడ్ , పరశురాం గౌడ్ ,అనురాధ ,రాజమణి ,నందు గౌడ్ ,అశోక్ గౌడ్ ,,రత్న గౌడ్, టీ .ప్రభాకర్ గౌడ్ ,టి ప్రకాష్ గౌడ్ ,శంకర్ గౌడ్, వేణు గౌడ్ ,శేఖర్ గౌడ్ ,రమేష్ గౌడ్ ,మానేయ గౌడ్ ,అంజన్న గౌడ్ ,శివాజీ గౌడ్ ,రవి గౌడ్ ,ప్రకాష్ గౌడ్, బక్క గౌడ్, వీరితోపాటు ఈ కార్యక్రమంలో వివిధ నాయకులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో బాలునికి గాయాలు

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):**వీధి కుక్కల దాడిలో 10 ఏళ్ళ బాలుడుకి తీవ్రంగా గాయపడిన సంఘటన అనపర్తి లో చోటు చేసుకుంది.సోమవారం అనపర్తి తహసిల్దార్ కార్యాలయ ప్రాంతంలో ఆడుకుంటుండగా వీధి కుక్కలు దాడి చేయడంతో ఆ బాలుడు గట్టిగా అరవడంతో స్థానికులు వెంటనే స్పందించి కుక్కలను తరిమి కొట్టి చిన్నారి బాలుడు ని కాపాడారు.చేతి మణికట్టుపై తీవ్ర గాయాలు కావడంతో అనపర్తి ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది.అయితే గ్రామాల్లో కుక్కల స్వైర విహారం విచ్చలవిడిగా కొనసాగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీధుల్లో గుంపు గుంపులుగా వీధి కుక్కలు ఉండటంతో రాత్రులు బయటకు రావ డానికి ప్రజలు ఆందోళన చెందుతున్నారు.వీధి కుక్కల నుండి బారి నుండి తమను రక్షించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## విద్యార్థులకు క్రీడ వస్తువులు అందజేసిన బాబునాయక్



**తెలుగు వెలుగు ఆగస్టు 18:** ప్రాథమిక పాఠశాల మోకిల తాండలో ఈరోజు గ్రామ యువజన నాయకుడు వర్త్య బాబు నాయక్ చే విద్యార్థులకు విద్యాసంబంధమైన మరియు క్రీడా సంబంధమైన వస్తువులను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు కావలసిన అన్ని మౌళిక వసతులను సమకూర్చుతానని తెలియజేశారు. విద్యార్థులు మంచిగా చదువుకొని తండాకు అలాగే అమ్మానాన్నలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామ యువజనులు పాల్గొన్నారు

## తెలంగాణ వీరత్వానికి, పరాక్రమానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీక...

● కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ కమాన్ ఎదురుగా ఉన్న పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ వీరత్వానికి, పరాక్రమానికి ప్రతీక అని అన్నారు. సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి స్ఫూర్తిగా నిలిచిన సర్వాయి పాపన్న వీరగాథను పాపన్న జయంతి సందర్భంగా స్మరించుకున్నారు. ఆనాటి సమాజంలో నెలకొన్న నిరంకుశ రాజరిక పోకడలకు వ్యతిరేకంగా సబ్బండ వర్గాలను ఏకం చేసి, పాపన్న పోరాడిన తీరు గొప్పదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, పాండుగౌడ్, శివరాజ్ గౌడ్, పాండుగౌడ్, ఆంజనేయ ప్రసాద్ గౌడ్, రాందాస్ గౌడ్, పోశెట్టిగౌడ్, బ్రహ్మానంద గౌడ్, రామస్వామి, షౌకత్ అలీ మున్నా, మల్లేష్, గుడ్ల శ్రీనివాస్, శ్రీశైలం గౌడ్, సందీప్ గౌడ్, రవీందర్, నాగరాజు, ఖలీమ్, గౌస్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.


## రాందేవ్ రావ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో రాజ్ భవన్‌లో ఉచితంగా మెగా సర్జికల్, మెడికల్ క్యాంపు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఇండియన్ రెడక్రాస్ సొసైటీ అఫ్ హైదరాబాద్, డిసబుల్డ్ ఫౌండేషన్ ట్రస్ట్ సంయుక్తంగా రాందేవ్ రావ్ హాస్పటల్ రాజ్ భవన్ లో సోమవారం ఉచితంగా మెగా సర్జికల్, మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఈ క్యాంపు లో ముఖ్య అతిథిగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ హాజరై ఈ క్యాంపు ను ప్రారంభించారు.స్పెషల్ అతిథిగా షెడ్యూల్డ్ క్యాస్ట్ డెవలప్మెంట్, ట్రైబల్ వెల్ఫేర్ సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ క్యాంపు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ క్యాంపు లో బి ఎం డి, బిఎంఈ, డి ఎన్, డెంటల్ చెక్ అప్, ఐ చెక్ అప్, ఫిబ్రో స్కాన్, జి ఆర్ బి ఎస్,ఫిజియోథెరపీ,గైనకాలజిస్ట్,జనరల్ ఫిజీషియన్, ఆర్థోపెడిషియన్ విభాగలలో కన్సల్టెషన్, మందులు,టెస్టులు కలిపి 20 వేల రూపాయల విలువైనవి 3000 మందికి ఉచితంగా పంపిణీ చేశారు.ఈ క్యాంపులో డాక్టర్లు మని కుమార్, వినీష, ప్రిన్సీ, పవన్, ప్రసన్న, అఖిల, ఆసుపత్రి సీఈఓ డాక్టర్ యోబు, అడ్మిన్ మేనేజర్స్ కల్పన, శ్రవణ్ కుమార్ రెడ్డీ, అశోక్ ఇతర హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాపి రెడ్డి నగర్ ఓంకారేశ్వర శివాలయంలో వార్షికోత్సవ వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ కాలనీ లో గల శ్రీ ఓంకారేశ్వర శివాలయం, భక్త మార్కండేయ దేవాలయం వార్షిక మహోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.ముఖ్యఅతిథిగా పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ హాజరై స్వామివార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు చైర్మన్ గాంధీని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, చంద్రారెడ్డి, ప్రభాకర్ పద్మశాలి , శ్రీకాంత్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## బహుజనుల అభివృద్ధికి కట్టుబడిన కాంగ్రెస్

● బహుజనుల సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

● కొత్తూరు మాజీ ఎంపీపీ కాంగ్రెస్ నాయకుడు ఎం శివశంకర్ గౌడ్

● హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై సర్దార్ విగ్రహం ఏర్పాటు పై హర్షం







బహుజనుల సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ అనిఆయన ఆశ సాదన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కొత్తూరు మాజీ ఎంపీపీ కాంగ్రెస్ నాయకుడు ఎం శివశంకర్ గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆయన విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయడాన్నీ స్వాగతిస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషిని కొనియాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మైనింగ్ పేరుతో ఖిలాషాపూర్ కోట చరిత్రను కాలగర్భంలో కలిపేందుకు కుట్ర చేసిందని ఆయన ఆరోపించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి సందర్భంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహం ఏర్పాటుకు రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయడం ఎంతో గొప్ప విషయమని శివశంకర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ప్రశంసల వర్షం కురిపించారు. గత ప్రభుత్వం ఖిలాషాపూర్ కోటపై కుట్రలు చేసిందని.. ఆనాడే కోటపైకి వెళ్లి దాన్ని కాపాడి చారిత్రక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ట్యాంక్ బండుపై విగ్రహ ఏర్పాటు కృషిచేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అదే విధంగా ప్రభుత్వ పెద్దలకు ప్రజాప్రతినిధులకు పార్టీ శ్రేణులకు ముఖ్యంగా టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు..

## ఎన్‌కె ఎన్‌ఆర్ గార్డెన్స్‌లో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం...

పాల్గొన్న రామకృష్ణ వీధి సంక్షేమ సంఘం అధ్యక్షులు జనంపల్లి పురం రెడ్డి..



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి మున్సిపల్ మరియు కూకట్పల్లి పోలీస్ అధికారులు వినాయక మండపాల గురించి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కూకట్పల్లి సిఐ పీ వీ వెంకటసుబ్బయ్య కూకట్పల్లి సి ఐ గారి ఆధ్వర్యంలో ఎన్ కె.ఎన్.ఆర్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఏర్పాటు రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ వినాయక మడపాల దగ్గర తీసుకోవాల్సిన జాగ్రత్తలు మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు ప్రతిరోజు శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ ఏర్పాటు చేయవలసిందిగా అదేవిధంగా నిమజ్జనం రోజు కాలనీలో విద్యుత్ వైర్లు వేలాడటం వలన కరెంటు షాటు కొట్టే ప్రమాదం ఉంటుంది విద్యుత్ అధికారులకు వైర్లు నిమజ్జనం రోజు వైర్లు తగలకుండా చూడవలసిందిగా విద్యుత్ అధికారులకు తెలియజేశారు. వివిధ డిపార్ట్మెంటు అధికారులకు నిమజ్జనం రోజు ఆర్గనైజర్స్ కు సహకరించవలసిందిగా కోరుచున్నాము. ఆహ్వానించిన కూకట్పల్లి సిఐ వెంకట సుబ్బారావుకి ఎస్సై చంద్రశేఖర్ కి అధికారులకు రామకృష్ణ వీధి సంక్షేమ సంఘం అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కమిటీ సభ్యులు ఎస్ శ్రీధర్ రావు, జి ప్రసాద్, ఉత్తం చౌదరి సూర్యనారాయణ, వినాయక యూత్ కమిటీ సభ్యులు నందు, రిత్విక్, రోహిత్, సాయి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## దీనబంధు కాలనీలో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి శిఖర నిర్మాణ శంకుస్థాపన...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి డివిజన్ పరిధిలోని దీనబంధు కాలనీలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి గోపుర నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ప్రముఖ యాగ్నికులు శ్రీహరి ఆచార్యుల చేతుల మీదుగా వేదమంత్రోచ్చారణల నడుమ, శాస్త్రోక్త పద్ధతిలో శంకుస్థాపన కార్య క్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు, సంఘ అధ్యక్షుడు మహేందర్ నాయక్, కోశాధికారి ఆవుల రాజు, గిరి, మోహన్ రావు, వెంకటేశ్వర శెట్టి, బాలు, వెంకటయ్య, గణేష్, బసవరాజు, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష సమావేశం










**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామం లో ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు హాజరుకానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గడిచిన పది సంవత్సరాల కాలంలో పేదలకు ఇల్లు అన్న కల కలగానే మిగిలిపోయిందని అయితే, సిఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ పథకాన్ని పునఃప్రారంభించి, మొదటి విడతగా రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇండ్ల మంజూరుతో పేదవాడి చిరకాల వాంఛను ఈ పేదోడి ప్రభుత్వం అయినా ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. ఈ శ్రావణ మాసం, 21వ తేదీన శుభ ముహూర్తంలో ముఖ్యమంత్రి స్వయంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామం లో గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారని తెలిపారు. ఈ గ్రామంలో మొత్తం 312 ఇండ్లు మంజూరి కాగా, వాటిలో 72 ఇండ్లు పూర్తి అయ్యాయని అందులో 27 ఇండ్లకు ముఖ్యమంత్రి చేతుల మీదగా గృహప్రవేశం జరగనుందని తెలిపారు. గతంలో ఏ పేదవాడికీ అందని ఇళ్లను ఇప్పుడు ఈ ప్రభుత్వం పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రతి అర్హునికి అందజేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు రూ.22,500 కోట్ల రూపాయలతో 4.5 లక్షల ఇళ్లలో, సుమారు 2.5 లక్షల ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. మిగిలిన ఇళ్లు కూడా ఇందిరమ్మ కమిటీల ద్వారా పారదర్శకంగా అర్హులైనవారికి ఎంపిక చేసి మంజూరు పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. అధికారులు చిన్నచిన్న తప్పిదాలు కూడా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పేదవాడి కలలను నిజం చేసే ఈ గృహప్రవేశోత్సవాన్ని ఘనవిజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ జితేష్వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజు ఐపిఎస్, ఎమ్మెల్యేలు జారె ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, రామ్‌దాస్ నాయక్, కోరం కనకయ్య, మట్టా రాగమయి, జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన వర్గాల కోసం పోరాటం చేసిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ...

**- గొట్టిముక్కల వెంకటేశ్వరరావు**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మొఘల్ సామ్రాజ్యాన్ని భూస్థాపితం చేసి బహుజన వర్గాల కోసం పోరాటం చేసిన ధీరుడు గోల్కొండ మహరాజ్ సర్దార్ సర్వాయి పాపాన్న గౌడ్ అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టేముక్కుల వెంకటేశ్వర రావు పేర్కొన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా కూకట్పల్లి తూర్పు కమాన్ వద్ద గల వారి విగ్రహానికి కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టు ముక్కల వెంకటేశ్వర రావు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కూకట్పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, గూడెపు నాగరాజు, ముసలి బాలరాజ్, వినయ్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, సత్తిగౌడ్ స్వరూప గౌడ్, రమణ, జ్యోతి పాల్గొన్నారు.

## పదోన్నతి నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి పల్లీల పేట అంగన్వాడి సెంటర్లో ఆయాగా పనిచేస్తున్న నక్క విజయ పదోన్నతి పొందడం జరిగింది. సోమవారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా అంగన్వాడి వర్కర్ గా పదోన్నతి పొందిన నియామకం పత్రాన్ని నక్క విజయ కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుతుకులూరు, రామవరం సర్పంచులు గొల్లు హేమ తులసి, గిరడా గంగాభవాని, కర్రి వెంకటరామారెడ్డి ఇంకా పలువురు తెలుగు మహిళా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బస్సులో ప్రయాణించి స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే "నల్లమిల్లి"



**తెలుగు-వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** స్త్రీ శక్తి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు తీరును అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి స్వయంగా బస్సులో ప్రయాణించి ప్రయాణికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సోమవారం కూటమి మహిళ నేతలతో కలిసి అనపర్తి నుండి ద్వారపూడి వరకు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మహిళా ప్రయాణికుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. మహిళలు ఉచిత బస్సు పథకం అమలు పట్ల ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. స్త్రీ శక్తి పథకం అమలుపై వైఎస్ఆర్సిపి నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

## నూతన ఎస్సై హనుమంత్‌నీ ఘనంగా సన్మానించిన జిన్నారం యువజన సంఘాల నాయకులు

● శాంతి భద్రతల పరిరక్షణలో యువజన సంఘాల ద్వారా సంపూర్ణ సహకారం అందిస్తాం

**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 18 :** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం జిన్నారం మండలంలోని పోలీస్ స్టేషన్లో నూతనంగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా బాధ్యతలు చేపట్టిన హనుమంత్ నీ జిన్నారం గ్రామ యువజన సంఘాల నాయకులు దళితరత్న డా.ఏర్పుల శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్,గొర్ల శ్రీనివాస్ యాదవ్ పటాన్చెరు తాలూకా కన్వీనర్ యువజన సంఘాల సమితి,బహుజన ఉద్యమ నాయకుడు పుట్టి భాస్కర్, చైతన్య యువజన సంఘం నాయకులు ముని నర్సింలు,పొట్టి భాస్కర్,యువజన నాయకుడు ఎనగండ్ల నరేందర్, ప్రముఖ జానపద కళాకారుడు ఏర్పుల వినేష్,సుధా రెడ్డి లు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, ఈ సందర్భంగా జిన్నారం గ్రామ యువజన నాయకులు మాట్లాడుతూ జిన్నారం మండలంలో ప్రజాశాంతిని నెలకొల్పుటకు పోలీసు శాఖ నుండి తీసుకునే చర్యల దృశ్య,ప్రజారక్షణ కొరకు తలపెట్టి సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలకు యువజన సంఘాలు మద్దతు తెలుపుతామన్నారు, అనంతరం నూతన ఎస్సై హనుమంతు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో స్థానిక యువజన నాయకులు స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి చట్టాల పైన అవగాహన పెంపొందించుకొని నేర రహిత సమాజాన్ని నిర్మించుటకు కంకణ బదులు కావాలని పోలీసులకు సహకరించాలని కోరడం జరిగింది.

## సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం



**తెలుగు వెలుగు తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** పెదపూడి మండలం గండ్రేడు పంచాయితీ ఎస్విఏఎంఐటీవీఏ గ్రౌండ్ ట్రూతింగ్ సర్వేను ఎండల డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణ రెడ్డి పరిశీలించారు. సోమవారం డిప్యూటీ ఎంపీడీవో సర్వే పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని సత్యనారాయణ రెడ్డి సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ, డిజిటల్ అసిస్టెంట్ అజారుద్దీన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రియాంక, గ్రామ సర్వేయర్ సాయి శ్రీ, మహిళా సంరక్షణ కార్యదర్శి లలితాదేవి పాల్గొన్నారు.

## ఆగష్టు 24న వికలాంగుల వాయిస్ 11వ తేదీన వార్షికోత్సవం

● వార్షికోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 18:** వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తూ,చట్టాలు,సంక్షేమ పథకాలపై వికలాంగులను చైతన్యం చేస్తున్న వికలాంగుల వాయిస్ మాస పత్రిక 11 వ వార్షికోత్సవం ఆగష్టు 24 నాడు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నామని NPRD రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య తెలిపారు. ఈ రోజు చిక్కడపల్లి రాష్ట్ర కార్యాలయంలో వార్షికోత్సవం పోస్టర్ను రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి శశికలలతో కలిసి ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2015లో వికలాంగుల వాయిస్ మాస పత్రికను ప్రారంభించమని అన్నారు.గత 11 ఏండ్లుగా వికలాంగులలో సామాజిక, ఆర్థిక,రాజకీయ చైతన్యం తీసుకురావడానికి పత్రిక కృషి చేస్తుందని అన్నారు.తెలుగు రాష్ట్రాల్లోనే వికలాంగుల కోసం వెలువడుతున్న ఏకైకమాస పత్రిక అని అన్నారు. ప్రభుత్వం పథకాలు, చట్టాలు, జీవోలు వికలాంగులకు అందించేందుకు పత్రిక దోహదపడుతుందని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పోరాటాలే కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వికలాంగుల హక్కుల కోసం జరుగుతున్న పోరాటాలను వికలాంగులకు చేరవేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.పత్రిక వార్షికోత్సవాన్ని జయప్రదం చేయాలని ఎన్ పి డి ఆర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం ఆడివయ్య ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

## బిసి సర్పంచ్‌కు అవమానం: మాజీ ఎమ్మెల్యే సత్తి



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** స్వాతంత్ర్య దినోత్సవ వేడుక సందర్భంగా బిసి సామాజిక వర్గానికి చెందిన అనపర్తి మండలం పొలమూరు సర్పంచ్ గుడాల ధనలక్ష్మి ని అవమానించడం దారుణమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తీవ్రంగా ఖండించారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి అనపర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ గుడాల ధనలక్ష్మి, వైసీపీ నేతలతో కలిసి ఎంపీడీవో మండ రామకృష్ణారెడ్డి కి సర్పంచ్ పట్ల వ్యవహరించిన తీరుపై ఫిర్యాదు చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరుపుకుంటున్న తరుణంలో పొలమూరు సర్పంచ్ కు అవమానం జరిగిందని అన్నారు. ప్రతి ఏడాది సచివాలయం-1 వద్ద జెండా వందనం జరిగితే ఈసారి ఉద్దేశపూర్వకంగా 2 వద్ద నిర్వహించడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే విమర్శించారు. కనీసం సర్పంచ్ ధనలక్ష్మి ఆహ్వానించక పోవడం దారుణమంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు ఎప్పటికీ బయటకు రాకపోవడంపై మాజీ ఎమ్మెల్యే సత్తి సందేహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులకు గౌరవం ఇస్తానని చెప్పే ఎమ్మెల్యే వెంటనే క్షమాపణ చెప్పాలని మాజీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, వైయస్సార్సీపి అనపర్తి మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు) ఉప సర్పంచ్ సత్తి సూరారెడ్డి (పొలమూరు), ఎంపీటీసీ సత్తి కనకారెడ్డి,అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, ధనలక్ష్మి భర్త గుడాల వెంకట్రావు తదితరులు ఉన్నారు.

## బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.

● గోల్కొండ ఖిల్లాపై తెలంగాణ పౌరుషాన్నీ చాటిన ధీరుడు పాపన్న నీలం మధు ముదిరాజ్..

**సంగారెడ్డి జిల్లా, ఆగస్టు 18 :**పీడిత ప్రజల పక్షాన నిలిచి దళిత, బహుజన వర్గాలకు అండగా నిలబడి బహుజన ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన వీరుడు సర్దార్ పాపన్న గౌడ్ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.సోమవారం సర్దార్ పాపన్న జయంతి పురస్కరించుకుని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ ఎన్ ఎం ఆర్ క్యాంపు కార్యాలయంలో ఆ మహనీయుడు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ సామాన్యుడిగా జన్మించి రాజుల అధికారాన్ని, బానిసత్వాన్ని ధిక్కరించి దళిత, బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు పాపన్న అని కొనియాడారు. జమీందార్లు, పెత్తందార్లు, జాగీర్దార్లు, భూస్వాములు, ధనిక వర్గాలకు వ్యతిరేకంగా తిరుగుబావుటా ఎగరేసి పేద ప్రజలకు అండగా నిలబడ్డారని తెలిపారు. ఆ మహనీయుల ఉద్యమ స్ఫూర్తిని అలవర్చుకుని భవిష్యత్తులో మన హక్కుల సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

## విద్యా ప్రోత్సాహక ప్రతిభ పురస్కారాలు

**తెలుగు-వెలుగు తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** నియోజకవర్గ కేంద్రం "అనపర్తి" నెంబర్ 2 స్కూల్లో భవిత సెంటర్ పిల్లలకు తేతల గోవిందరెడ్డి (టి జి ఆర్) కళ్యాణ మండపంలో విద్యా ప్రోత్సాహక ప్రతిభ పురస్కారాలు అందించడం జరిగింది. సోమవారం తేతలి గోవిందరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ తరపున విద్యా ప్రోత్సాహక ప్రతిభ పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమంలో కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్రి త్రినాధ్ రెడ్డి, కోస్తాంధ్ర రెడ్డి యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు తాడి చంద్రశేఖర్ రెడ్డి, మల్లిడి ఆదినారాయణ రెడ్డి, సబ్బెళ్ళ సత్యనారాయణ రెడ్డి,తాడి వెంకటరెడ్డి పాల్గొన్నారు.



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
మంగళవారం, 19 ఆగస్టు 2025



## శిఖరం నిర్మాణ శంకుస్థాపన ఘనంగా ప్రారంభం



**కూకట్పల్లి ఆగస్టు 18:–** దీనబంధు కాలనీలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి గోపుర నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ప్రముఖ యాగ్నికులు శ్రీహరి ఆచార్యుల చేతుల మీదుగా వేదమంత్రోచ్చారణల నడుమ, శాస్త్రోక్త పద్ధతిలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కాలనీ వాసులు, సంఘ అధ్యక్షుడు మహేందర్ నాయక్, కోశాధికారి ఆవుల రాజు, గిరి, మోహన్ రావు, వెంకటేశ్వర శెట్టి, బాలు, వెంకటయ్య, గణేష్, బసవరాజు, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శంకుస్థాపన వేడుకలను విజయవంతం చేశారు.

## శివోహం సేవలో భాగస్వామ్యం కావడం ఆనందకరం



**ప్రొద్దుటూరు ఆగస్టు 18:–**శివోహం అన్నప్రసాద సేవా సంఘం వారి సేవలో తాము భాగస్వామ్యం కావడం ఆనందకరమని మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్, మోరే కుటుంబ సభ్యులు తెలిపారు. సోమవారం స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం నిర్వహించే శివోహం అన్నప్రసాద సేవా సంఘం నిర్వహించే అన్నప్రసాద సేవలో భాగంగా మోరే కుటుంబ సభ్యులు, వాసవీ అన్నమయ్య లహరి గ్రూప్ సహకారంతో అన్నప్రసాద సేవ నిర్వహించారు. దాదాపు 500 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న దాతలు మాట్లాడుతూ దాదాపు గత 4 సంవత్సరాలుగా శివోహం అన్నప్రసాద సేవా సంఘం వారు అన్నప్రసాద సేవ నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ప్రతి వారం వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా శివోహం అన్నప్రసాద సేవ సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, సభ్యులు ఈ కార్యక్రమం నిర్వహించడం వారి సేవా నిరతికి నిదర్శనమన్నారు. వారి సేవలు మరిన్ని రోజుల పాటు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివోహం కమిటీ ఉపాధ్యక్షులు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు విష్ణు నారాయణ, లింగారెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

## జెవివి ప్రొద్దుటూరు నూతన కమిటీ ఏర్పాటు




**ప్రొద్దుటూరు ఆగస్టు 18:–** జనవిజ్ఞాన వేదిక ప్రొద్దుటూరు కమిటీని ఆదివారం నందిని క్లాత్ మార్కెట్ లోని జెవివి కార్యాలయంలో జరిగిన మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా వేంపల్లి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా నంగా రాజేష్, కోశాధికారిగా డా. కె. చక్రధర్, సమత కన్వీనర్ గా ఎన్. రాజ్యలక్ష్మి లను ఎన్నుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా పి. ఉషారాణి, జి.టి. ఈశ్వరయ్య, డా. దస్తగిరి, ప్రసన్న కుమార్, హేమంత్, గఫార్, కార్యదర్శులుగా ఎన్. సునీత, బాల సుందర్, మహేష్, మహిత, జయసింహ, పవన్, గౌరవ అధ్యక్షులుగా డా. డి. నరసింహారెడ్డి, గైరవ సలహాదారులుగా డా. మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, గోపినాథ్ రెడ్డి, డా. పి.వి. చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులుగా 29 మందిని, ప్యాట్రన్స్ గా ముగ్గురిని, విద్య, ఆరోగ్యం, పర్యావరణం, పబ్లికేషన్స్, చెకుముకి సబ్ కమిటీ కన్వీనర్లను, కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్య, ఆరోగ్యం, పర్యావరణ రంగాల్లో కృషిని పెంచుతామని, సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తామని వివరించారు.

# నేత్రదానం అభినందనీయం

### ఇన్‌ఛార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ గోపాల్

### స్నేహ సేవాసమితి మధుసూదన్‌కి నేత్రదాత జ్ఞాపిక



**ప్రొద్దుటూరు ఆగస్ట్ 18:–**నేత్రదానం చేయడం అభినందనీయం అని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఇన్ ఛార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ గోపాల్ పేర్కొన్నారు. ప్రొద్దుటూరు కి చెందిన స్నేహ సేవాసమితి అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి సతీమణి శ్రీలక్ష్మి కొన్నాళ్ళ క్రితం మరణించిన విషయం అందరికి తెలిసిందే ఆ సమయంలో మధుసూదన్ రెడ్డి నేత్రదానానికి అంగీకరించి పులివెందుల స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం ఆధ్వర్యంలో ఆమె నేత్రాలు దానం చేయడం జరిగింది. ఈ సందర్బంగా మధుసూదన్ రెడ్డి కి సోమవారం జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గోపాల్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా "నేత్రదాత అమర్ రహే" పేరుమీద శ్రీలక్ష్మి జ్ఞాపిక ను రక్తనిధి కేంద్రం నందు అందజేశారు. వారు మాట్లాడుతూ ఇద్దరు అంధుల కు చూపు ఇచ్చే బృహత్కార్యానికి శ్రీకారం చుడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం అభినందనీయం అని మధుసూదన్ రెడ్డి ని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ప్రొద్దుటూరు పట్టణం లో నేత్రదానం చేసిన పలువురికి వారి వారి ఇంటికి వెళ్లి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమం లో రక్తనిధి టెక్నీషియన్ రామక్రిష్ణ, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసియన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### ● పద్మభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ నాగేశ్వరరెడ్డి

**కడప ఆగస్టు 18:–**గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ని పేద ప్రజలకు మెరుగైన వైద్యంఅందించాలన్నా సంకల్పంతో కడపలో అత్యాధునిక వైద్య పరికరాలతో ఏషియన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ప్రపంచ ప్రఖ్యాత వైద్య నిపుణులు, పద్మభూ షణ్ అవార్డు గ్రహీత డాక్టర్ నాగేశ్వ రరెడ్డి కోరారు. ఆదివారం కడప నగరం శంకరాపురం మెయిన్ రోడ్డులో డాక్టర్ నాగేశ్వర రెడ్డి శిష్యుడు డాక్టర్ రితేష్ రెడ్డికి చెందిన ఎసియన్ గ్యాస్ట్రో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో గ్యాస్ట్రో ఆసుపత్రిలు లేని కారణం గా




ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకుని ఇక్కడ ఆసుపత్రి అందుబాటులోనికి తేవడం అభినందనీయమని చెప్పారు. నైపుణ్యం గల డాక్టర్ కడపలో వైద్య సేవలు అందించడం ప్రజలకు వరమని తెలిపారు. సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా రాయలసీమ ప్రజలు కడపలో ఏర్పాటుచేసిన ఆసుపత్రిలో వైద్య సౌకర్యాలను అందిపుచ్చుకోవాలని పేర్కొన్నారు. డాక్టర్ రితేష్ రెడ్డి మాట్లాడుతూ అతితక్కువ ఫీజులు తో వైద్య పరీక్షలు చేసి, చికిత్స అందజేస్తామని చెప్పారు. ప్రతి ఒక్కరు మా ఆసుపత్రికి వచ్చి సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ప్రముఖ హెూమియోపతి వైద్య నిపుణులు మాధవరెడ్డి మాట్లాడుతూ నా కుమారుడు డాక్టర్ రితీష్ రెడ్డి, కోడలు డాక్టర్ శ్రావ్య రెడ్డి ప్రముఖ వైద్య నిపుణులు నాగేశ్వర్ రెడ్డి వద్ద వైద్య సేవ శిక్షణ పొందడం గర్వించదగ్గ విషయమన్నారు. కడప జిల్లా ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో కడపలో ఏసియన్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించా మన్నారు. అధునాతనమైన పరికరాలతో ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రారంభోత్సవానికి నగరంలోని ప్రముఖ డాక్టర్లు, బంధువులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తాగు నీటి ట్యాంకులను శుభ్ర పరిచే నాధుడే కరువయ్యారు

### మాజీ ఎంపిపి గోగుల కోండయ్య ఆవేదన

**వేంపల్లె ఆగస్టు18:–**వేంపల్లె పంచాయతీ పరిధిలోని ప్రజలకు తాగునీటిని అందించే వాటర్ ట్యాంక్ లను శుభ్ర పరచడంతో పాటు బ్లీచింగ్ పౌడర్ వేసే నాధుడే కరువయ్యారని మాజీ ఎంపిపి, కాణిపాకం దేవస్థానం మాజీ డైరెక్టర్ గోగుల కోండయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో తాగునీటికి సంబంధించిన వాటర్ ట్యాంక్ లను శుభ్ర పరచడంతో పాటు తాగునీటిలో బ్లీచింగ్ పౌడర్ ను వేసేవారన్నారు. కాని ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు కాని, మండల స్థాయి అధికారులు గాని, కూటమి నేతలు గాని తాగునీటి ట్యాంక్ లను శుభ్ర పరిచే వాటిపై దృష్టి పెట్టక పోవడం దారుణమన్నారు. ప్రజల ఇబ్బందులను ఏ ఒక్క ప్రజాప్రతినిధి పట్టించుకోక పోవడంతో ప్రజలు ఆయా రోగాల భారిన పడి ఆసుపత్రులకు డబ్బులు ఖర్చు పెట్టుకొట్టున్నట్లు ఆయన తెలిపారు. వేంపల్లెలో కుక్కలు కూడ సైర్వ విహారం చేస్తూ ప్రజలకు గాయాలు పాలు చేయడం జరుగుతున్నదని చెప్పారు. అధికారంలో ఉన్న నాయకులు ప్రజల కష్టాల పట్ల చూసి చూడనట్లు వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. కుక్కలతో మహిళాలు, పిల్లలు భయాందోళనకు గురి అవుతున్నట్లు అధికారులకు, ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేకుండా పోయిందని ప్రజలు అంటున్నట్లు ఆయన అవేదన వ్యక్తం చేశారు. రాజకీయ లబ్ధి కోసమే పని చేస్తున్నారే తప్పా ప్రజల సమస్యలు పరిష్కరించడానికి చోరవ చూపక పోవడం దారుణమని చెప్పారు. కూటమి నేతలు కూడ వారి ఆర్థిక స్వలాభం కోసం పని చేస్తున్నారే కాని వేంపల్లె పంచాయతీలో ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేద్దామనే ఆలోచన లేదని చెప్పారు. అధికారులు కూడ విధులకు వచ్చి సమయాన్ని కాలయాపన చేసి



వెళ్తారే తప్పా ప్రజలు పడే ఇబ్బందులపై శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. పంచాయతీ పాలక మండలి కాని, మండల పరిషత్ పాలక మండలి కాని ఉన్న లేనట్లే అన్నారు. మండల సమావేశాలు, పంచాయతీ పాలక మండల సమావేశాలు అవసరమా అన్నారు. నాయకుడు అనే వాడు ప్రజల కోసం సేవా చేయాలని చెప్పారు. సేవా చేయకుండా కేవలం ఫోటోలకు ఫోజులు ఇవ్వడం సరైంది కాదన్నారు. వేంపల్లెలో చాల మంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. గత మండల సమావేశంలో జరిగిన సమస్యలు ఒక్కటి కూడ పరిష్కారం కాలేదని చెప్పారు. సమస్యలు పరిష్కారం కావడం లేదు కాబట్టి మండల సమావేశానికి గైహాజరు అవుతున్నట్లు చెప్పారు. కూటమి నేతలు కూడ ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు. అధిపత్యం కోసం పాటు పడకుండా సమస్యల పట్ల దృష్టి పెట్టితే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం గెలిచే అవకాశం ఉంటుందని చెప్పారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు వేంపల్లెలో సైర్వ విహారం చేస్తున్న కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడడడంతో పాటు వాటర్ ట్యాంక్ లను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ ను వాటర్ లో కలపాలని ఆయన కోరారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 30 వినతులు: కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి ఆగస్ట్ 18:–** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 30 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 13 మంది తమ సమస్యలు తెలుపగా, 17 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. కాగా కార్పొరేటర్లు నరసింహ ఆచారి, నరేంద్ర, అనిల్ లు తమ వార్డుల్లో సమస్యలను పరిష్కరించాలని కోరారు. గిరిపురం లో డ్రైనేజీ కాలువ నీరు ఇంట్లోకి వస్తున్నాయని, చిన్న బజారు వీధిలో సీసీ రోడ్లు వేయాలని, నిమ్మకాయల వీధి, టి. కే.స్ట్రీట్ నందు డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని, వికలాంగ పెన్షన్ కు



దరఖాస్తు చేస్తే సదరన్ సర్టిఫికెట్ లో తక్కువ శాతం వికలత్వం ఉంది అర్హులు కారంటున్నారని, వితంతు పింఛను ఇప్పించాలని, మా స్థలాలను వేరే వ్యక్తి ఆక్రమించారు పరిశీలించి న్యాయం చేయాలని, కె.లే అవుట్ నందు త్రాగునీటిలో మురుగునీరు కలుస్తున్నాయి పరిష్కరించాలని, యశోధనగర్ నందు వర్షపునీరు సాగిపోతున్నాయి పరిష్కరించాలని, కపిలతీర్థం కూడలి నుండి అలిపిరి వెళ్ళే మార్గంలో గుంతలు ఎక్కువగా ఉన్నాయని, తల్లికి వందనం జమ కాలేదని ఆన్లైన్ లో ఇచ్చినట్లు చూపుతోంది పరిశీలించాలని, తిమ్మినాయుడు పాలెం లో కొత్త రోడ్లు వేయాలని, సత్యనారాయణపురం, జీవకోన ప్రాంతాల్లో టిఫిన్ దుకాణాలలో ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్నారు అరికట్టాలని కోరారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, ఏసిపి మూర్తి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డి.ఈ.లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులును దాడి చేసిన పెండ్లిమర్రి ప్రిన్సిపాల్ ఇందిరాను సస్పెండ్ చేయాలి

### పిడియస్ యు,ఏఐఎస్ బి,పిఎస్ యు,ఏఎస్ వైఎఫ్ నాయకులు

### డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడుకు వినతి

**కడప ఆగస్ట్ 18:–** కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరా విద్యార్థులును దాడి చేశారని సస్పెండ్ చేయాలని కోరుతూ సోమవారం కడప జిల్లా కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిఆర్వో విశ్వేశ్వరనాయుడుకు పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న,పిఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు కే. సుబ్బరాయుడు,ఏఐఎస్ బి జే.జయవర్ధన్, ఏఎస్ వైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఓబయ్య వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పెండ్లిమర్రి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులును ప్రార్థన సమయానికి రెండు నిమిషాలు హాజరు కాలేదని సాకుతో లెక్చరర్ సాయిరాం రెడ్డి సహాయంతో ప్రిన్సిపల్ ఇందిరా విద్యార్థులను తమ ఛాంబర్ లోకి పిలిపించుకొని ఇష్టానుసారంగా అసభ్యపదజాలంతో దూషిస్తూ దాడి చేయడం జరిగిందిని, మానవ హక్కుల ఉలంగనే ఈ వ్యవహారం మొత్తం వీడియో కూడా వైరల్ అయి 15రోజులు కావస్తున్నా,విచారణ కానీ చర్యలు తీసుకోలేదని,ఇలాంటి ఘటనలు జరగకుండా పెండ్లిమర్రి ప్రిన్సిపాల్ ఇందిరా మరియు లెక్చరర్ సాయిరామ్ రెడ్డిని సస్పెండ్ చేయాలని ఇంటర్ కళాశాల ఆర్జెడి సురేష్ బాబుకు ఫిర్యాదు చేసిన ఆ ప్రిన్సిపాల్ ఇందిరాకే వత్తాసు పలుకుతున్నారన్నారని వినతి పత్రం ఇచ్చారు.



## శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**శేరిలింగంపల్లి ఆగస్టు 18:**-శ్రీరామ్ నగర్ కాలనీ బి బ్లాక్ శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు శ్రీకృష్ణుడు. గోపికల వేషధారణలో చిన్నారులు అలరించారు. ఆనందోత్సవాలతో స్కూల్ విద్యార్థినిలు ఉపాధ్యాయురాలు శ్రీకృష్ణాష్టమి జరుపుకున్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ సుధా మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం అవతారం ఎత్తిన శ్రీకృష్ణుడు తన లీలలా ద్వారా చెడుపై విజయాన్ని సాధించి మంచిని బోధించాడని ఈ సందర్భంగా తెలిపారు.

## గాయపడ్డ డ్రైవర్‌కు మానవతా ఆర్థిక సహాయం



**వేంపల్లె ఆగస్టు 18:**-రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆటో డ్రైవర్ జబ్బీర్ కు మానవతా సేవా సంస్థ ఆర్థిక సహాయం చేశారు. ఫోర్ వీలర్ ఆటో పెట్టుకొని జీవనం సాగిస్తున్న డ్రైవర్ జబ్బీర్ ఇటీవల ప్రమాదవశాత్తు కింద పడడంతో కాలు విరిగింది. దీంతో సోమవారం వేంపల్లె మానవతా సేవా సంస్థ ఆర్థిక సహాయం అంద చేశారు. ఆనాథలతో పాటు చని పోయిన వారిని ఆటోలో తీసుకొని రావడానికి ఆటో డ్రైవర్లు ఎవరూ ముందుకు రాక పోయిన ఫోన్ చేసిన వెంటనే జబ్బీర్ ముందుకు వచ్చి ఆటోల్లో చనిపోయిన వారిని ఆటోలో తెచ్చేందుకు సహయ పడడంతో పాటు దహన సంస్కారణలు చేసేవాడని మానవతా సేవా సంస్థ ఛైర్మన్ చక్రపాణిరెడ్డి, అధ్యక్షుడు యోగేశ్వర బాబులు తెలిపారు. అలాంటి వ్యక్తిని ఆదుకొనేందుకు తమ వంతుగా మానవతా సంస్థ ద్వారా ఆర్థిక సహాయం చేసినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో మానవతా సభ్యులు బిఎస్ రమణారెడ్డి, బొజ్జ రంగారెడ్డి, తిరుమలరెడ్డి, రీజినల్ ఛైర్మన్ బాలాజీ, ఈసీ ఎమర్జెన్సీ బత్తల చలపతి,గురుప్రసాద్, అరుణ్ పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోండి.

**- సిపిఎం నాయకులు డిమాండ్**




**ఉరవకొండ ఆగస్టు 18:**-ఉరవకొండ మండలంలో రైతులు అనేక రకాల పంటలు పండిస్తున్నారు గత 15 రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి బోరు బావుల కింద వేసినటువంటి వేరుశనగ పూర్తిగా నష్టపోయే పరిస్థితి ఎదురయింది కంది పంట కూడా పూర్తిగా దెబ్బ తిన్నాయి అధికారులు పొలాలకు వెళ్లి ఏ ఏ పంట దెబ్బతిన్నాయని చెప్పి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం అందించి అదేవిధంగా ఇన్పుట్ సబ్సిడీ ఇన్సూరెన్స్ కూడా వెంటనే ప్రకటించి ఇవ్వాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తునాయకులు మధు సూధన్ నాయుడు, రంగా రెడ్డి వినతి పత్రం సమర్పించారు.

## యూరియా ఎరువు కొరతపై ఏడిఏ

**- తహశీల్దార్ అధికారులతో సమీక్ష**

**బొమ్మనహల్ ఆగస్టు 18:**-మండలంలోని రైతులకు యూరియా ఎరువు అందుబాటుపై రాయదుర్గం వ్యవసాయ శాఖ ఏడిఏ యస్.పద్మజ.మరియు బొమ్మనహల్ మండల తహశీల్దార్. మునివేలు.అధికారులతో సమావేశమై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఏడిఏ రైతులతో మాట్లాడుతూ,మండలంలో యూరియా కొరత రాకుండా ప్రభుత్వానికి నివేదిక పంపుతూ. తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. రైతుల కూడా ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు మండల పరిధిలో ఉన్న రైతు సేవ కేంద్రాలలో.యూరియా ఎరువు అందుబాటులో ఉంచుతామని తెలిపారు.మన మండలంలో గత ఐదు రోజుల్లో 88 మెట్రిక్ టన్నులు యూరియాను పంపిణీ చేయడం జరిగింది.అని తెలియజేయడం జరిగినది.ఈ సమీక్ష కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి సాయికుమార్.మరియు రెవిన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మహిళ ఉచిత బస్సు ప్రయాణంపై వైసీపీ దుష్ప్రచారం చేస్తోంది

**● మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్**



**వేంపల్లె ఆగస్టు 18 :**-రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్నా రాష్ట్ర ముఖ్య మంత్రి నారా.చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా స్త్రీ శక్తి పథకం సంబంధించిన మహిళా ఉచిత బస్సు ప్రయాణం పై వైసిపి దుష్ప్రచారం చేస్తుందని టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు బాలస్వామిరెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం వేంపల్లెలో వారు విలేకరులతో మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాల్లో ఇప్పటికి 4 పథకాలను అమలు చేసినట్లు వారు తెలిపారు.మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం అనేది చాలా ముఖ్యమైందన్నారు.ఉచిత బస్సు ప్రయాణంలో చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్ద వాళ్ల వరకు ఉద్యోగం చేసే మహిళలు సైతం ఉచితంగా ప్రయాణించవచ్చు అన్నారు. ఎపిలో పథకాలు అమలు చేసినట్లు మన భారతదేశంలోని ఏ ఇతర రాష్ట్రాలలో కూడ పథకాలు అమలు కాలేదన్నారు. పథకాలు అమలు చేయడంలో సిఎం చంద్రబాబుకే ఘనత దక్కుతుందన్నారు. రాష్ట్రంలో వృద్ధులకు రూ 3 వేలు ఇస్తున్న పెన్షన్ ని రూ 4వేలు చేయడం జరిగిందన్నారు. వికలాంగులకు రూ 3వేలు నుంచి రూ 6వేలు వరకు పెంచడం జరిగిందన్నారు. అలాగే పెన్షన్ దారుల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మహిళ ఉచిత ప్రయాణం వల్ల ప్రతి రోజు తిరిగే ప్రతి మహిళకి సుమారు నెలకు రూ 3 వేల వరకు ఆదా అవుతుందన్నారు. వైసీపీ మీడియా మహిళ ఉచిత ప్రయాణంపై అసత్య ప్రచారాలను చేయడం సిగ్గుచేటు అన్నారు. సూపర్ సిక్స్ లో మొదటి పథకం ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అన్నారు. చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి తల్లికి వందనం, రైతు భరోసా, మహిళలకు ఉచిత ప్రయాణంతో 4 పథకాలు అమలు అవుతున్నట్లు వారు తెలిపారు. వైసిపి నాయకులు సూపర్ సిక్స్ పథకాల పైన అసత్య ఆరోపణలు చేయడం ఇకనైనా మానుకోవాలన్నారు. ఇలాంటి ఫేక్ ప్రచారాలను మానుకుంటే మంచిదని వారు హితవు పలికారు. విలేకరుల సమావేశంలో టిడిపి నేతలు ఎద్దుల శేషారెడ్డి, ఎల్.బి.ఆర్ భాస్కర్ రెడ్డి, గొటూరు నాగభూషణం, వేణుగోపాల్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, మేస్త్రి రమణ, ఎంవి రమణ, శంకర్, హర్షద్, శివ తదితరులు పాల్గొన్నారు.


## 2 బార్లను గీత కులముల వారికి లాటరీ పద్ధతిలో కేటాయింపు



**కడప ఆగస్టు 18:**- సోమవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ వారు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యం లో జిల్లా లోని (2) బార్లను గీత కులముల వారికి లాటరీ పద్ధతి లో కేటాయించారు. కడప మునిసిపల్ కార్పోరేషను 'గౌడ్' ఉపకులమునకు మరియు ప్రొద్దుటూరు మునిసిపాలిటీ 'ఈడిగ' ఉపకులమునకు లాటరీ ద్వారా కేటాయించారు. ఈ కార్యక్రమమునకు జిల్లా కలెక్టరు గారితో పాటు జయరాజు,డిప్యూటి కమీషనరు, ఎక్సైజ్ వారు, జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి రవి కుమార్ మరియు జిల్లా ఈడిగ సంఘము సెక్రటరీ సుబ్రహ్మణ్యం హాజరయ్యారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' ఫిర్యాదులను అత్యధిక ప్రాధాన్యతతో పరిష్కరించాలి

**● ఫిర్యాదులు పునరావృతం కాకుండా పరిష్కారం చూపాలి: జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్**



**కడప :**- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వీకరించే ఫిర్యాదులు పునరావృతం కాకుండా ఆయా పిర్యాదుల పై క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి శాశ్వత పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం" నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా నలు మూలల నుండి వచ్చిన 149 మంది పిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి వివరంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఆయా ఫిర్యాదుల గురించి సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ఫిర్యాదులన్నింటిపై తీసుకున్న పరిష్కార చర్యలు, పూర్తి వివరాలను నివేదిక రూపంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి అందజేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు , మహిళా పి.ఎస్ డి.ఎస్.పి బాలస్వామి రెడ్డి, పాల్గొన్నారు.

## ప్రజలు రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**● జిల్లా డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్.ఖాజా మొద్దీన్**



**వేంపల్లె ఆగస్టు 18 :**-వాతావరణ మార్పుల వలన రోగాలు సోకే ప్రమాదం ఉందని కాబట్టి ప్రజలురోగాల బారిన పడకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్.ఖాజా మొద్దీన్ అన్నారు. సోమవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్థానిక శ్రీరాంనగర్ నగర్ లో అపరిశుభ్రతగా ఉన్న డ్రైనేజీ కాలువలను జిల్లా డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్. ఖాజా మొద్దీన్, జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి డాక్టర్. వెంకటరెడ్డిలు పరిశీలించి అప్రాంతంలో ఉన్న ప్రజలకు రోగాలపై అవగాహన కల్పించారు. అలాగే ఆశా కార్యకర్తలు చేపట్టే లార్వా సర్వే, ఫీవర్ సర్వేను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దోమ కాటుకు గురి కాకుండా ఉండేందుకు దోమ తెరలు వాడాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే ను నిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అపరిశుభ్రంగా ఉండడం వలన రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. రోగాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారి రక్తపు నమూనాలు సేకరించి వారానికి రెండు సార్లు ల్యాబ్ కు అందజేయాలన్నారు. మలేరియా వ్యాధి నిర్ధారణ అయితే వెంటనే చికిత్స అందించి మలేరియా జ్వరం సోకినా వ్యక్తి గ్రామంలో ఫీవర్ సర్వే, లార్వా సర్వేలు చేపట్టాలన్నారు. అలాగే గ్రామంలోని ప్రజలందరికి రక్తపరీక్షలు చేయాలని కోరారు. తప్పని సరిగా ఆరోగ్య, ఆశా కార్యకర్తల దగ్గర టార్చ్ లైట్ తో లార్వాను గుర్తించాలన్నారు.ఆయా ప్రాంతాల్లో దోమల నివారణ కొరకు సైఫెనోత్రిన్ ను పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సుభాషిణి, నిహారిక, సునీత, సుశాంతి, మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు బెంచ్ ఏర్పాటు కోసం కర్నూలులో న్యాయవాదుల నిరసన



**ఉరవకొండ ఆగస్టు 18:**- శ్రీ బాగ్ ఒప్పందం మేరకు రాయలసీమ కర్నూల్ లో తక్షణమే హైకోర్టు బెంచ్ ఏర్పాటు కోరుతూ సోమవారం కర్నూల్ బార్ అసోసియేషన్ కు చెందిన ముగ్గురు న్యాయవాదులు జీవీ కృష్ణమూర్తి, కే నాగరాజ్, టి వెంకటేష్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ శ్రీ బాగ్ ఒప్పందం అమల్లో భాగంగా కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే చేయకపోగా కనీసం బెంచి ఏర్పాటు చేయకపోవడంతో కర్నూలు ప్రాంతా అభివృద్ధి నానాటికి సన్నగిల్లుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సీమ ప్రాంత ప్రజా ప్రతినిధులు తక్షణమే చొరవ తీసుకొని హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు . రెండు రోజులనుంచి కురుస్తున్న వర్షాలతో ఆంధ్రా మధ్య దక్షిణ కోస్తా అమరావతి అనేది ఆంధ్రప్రదేశ్‌రాజధాని పూర్తిగా మునిగి పోయిందని ఆరోపించారు. రాయలసీమ ప్రాంత వేదవతి నదిపై వేదవతి ప్రాజెక్ట్, తుంగ భద్ర నది పై గుండ్రేవులా ప్రాజెక్ట్, కృష్ణా నదిపైసిద్దేశ్వరం అలుగు ప్రాజెక్ట్ నిర్మించిఉంటే. యీ రోజు ఆంధ్రా ప్రదేశ్ కురాజదానిగా చెప్పుకొనుచున్నఅంధ్ర దక్షిణ మధ్య కోస్తా అమరావతి పూర్తిగా మునిగి పోయినా అంశం మనకు విధితమే. ఆంధ్రా కోస్తా మొత్తం ప్రాజెక్టులు నిండి కొన్ని వేల టీఎంసీలు . నీరు సముద్రం పాలు అగుచున్నది. రాయలసీమ లో పై కనపరిచిన ప్రాజెక్టులు( అతి తక్కువ బడ్జెట్ ఈ ప్రాజెక్ట్ లకు అగును). కట్టి ఉంటే అమరావతిఏమాత్రం మునిగి ఉండేది కాదని న్యాయవాదులు తెలిపారు, ఆంధ్ర కొస్తలోని కొండవీటి వాగు,పాల వాగు లకు పెద్దయెత్తున గండి కొట్టడం జరిగినది. దీని ఫలితముగా ఆంధ్ర కోస్తా గుంటూరు జిల్లా రైతుల పంటభూముల్ దాదాపు 80 వేల ఎకరాలు మునిగి పోయి ఆ ప్రాంతరైతాంగానికి విపరీతముగా నష్టం జరిగినది. 2014 విభజిత శేషేంద్రఆంధ్రప్రదేశ్ కు ఆంధ్రా మధ్య దక్షిణ కోస్తా అమరావతి రాజధానిగా ఏమాత్రం పనికి రానే రాదని జస్టిస్ శ్రీకృష్ణా కమిటీ శివరామ కృష్ణా కమిటీ లు చెప్పినవి. యిప్పుడు అమరావతి వీరు చెప్పినట్లే వరద ముంపుకు గురు అయినది. యిది మన విభాజిత శేషేంద్ర రాజధాని ఆంధ్ర మధ్య దక్షిణ కోస్తా అమరావతి పరిస్థితి. పత్రికల్లో కథనాలు దుమ్మెత్తి పోసినా పట్టించుకోవటం లేదని ధ్వజమెత్తారు తక్షణమే కర్నూల్లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని న్యాయవాదులు . జీవీ కృష్ణమూర్తి నాగరాజు వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అర్జీదారుల సమస్యలను సంతృప్తి స్థాయిలో పరిష్కారానికి చర్యలు చేపట్టండి

**అర్జీల పరిష్కారం నకు జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టండి**

**జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి**



**కడప ఆగస్టు 18:**- ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలలో పరిష్కారంలో అర్జీదారులు సంతృప్తి స్థాయిలో పరిష్కారం ఉండేలా చర్యలు చేపట్టాలని త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం సభాభవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తో పాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ లు హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యత తో నిర్వహిస్తున్నదన్నారు. పి జి ఆర్ ఎస్ లో అందిన పరిష్కారం లో అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని ఆదేశించారు.అర్జీలకు నాణ్యమైన పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగా వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి,అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఎస్డీసీ వెంకటపతి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, జడ్పీ సీఈఓ ఓబులమ్మ,డిఆర్డీఏ పిడి రాజ్యలక్ష్మి, మెప్మా పిడి కిరణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల నిర్వహణలో భద్రత, నియమ నిబంధనలు తప్పనిసరి

**భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం.**

**జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు, ఐపీఎస్**

**గద్వాల్ ప్రతినిధి ఆగస్ట్ 18:** జిల్లాలో గణేష్ మండపం నిర్వహణకు మండపాల నిర్వహకులు తెలంగాణ పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ https://policeportal.tspolice.gov.in నందు ధరఖాస్తు చేసుకోవాలని, ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమేనని, ఈ సమాచారంతో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు , ఐపీఎస్ తెలిపారు. పోలీసు శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆ తరువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. **గణేష్ మండపాల నిర్వాహకులు పాటించవలసిన నియమనిబంధనలు:** 1.గణేష్ మండపాల పూర్తి



బాధ్యత మండపాల నిర్వహకులదే. 2.ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. 3.నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలి. 4.గణేష్ మండపాలు ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. 5.మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి. 6.మండపాల కమిటీ వివరాలు, బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి. 7.సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. 8.మండపాల్లో శోభాయాత్ర సందర్భంగా ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేను ఏర్పాటు చేయరాదు. 9.గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. 10.భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి. 11.అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు ఏర్పాటు చేయాలి. 12.గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, అసభ్యకరమైన నృత్యాలు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు/పాటలు పూర్తిగా నిషేధం. 13.విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. 14. అనుమానాస్పదమైన బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు, వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి.సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూడదని, ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత పోలీసు అధికారులను లేదా Dial 100 నంబర్‌ను సంప్రదించాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు.

## సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి: అదనపు కలెక్టర్



**మహబూబాబాద్ :-ఆగష్టు 18:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ , 375 వ జయంతి వేడుకలు అధికారికంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగాయి . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) లెనిన్ వత్సల్ టోప్పో , అదనపు కలెక్టర్ రెవెన్యు కె.అనిల్ కుమార్ తో హాజరై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు . అనంతరం మాట్లాడుతూ .. సర్దార్ సర్వాయి పాపన్న గొప్ప పోరాట యోధుడని సామాన్య కుటుంబంలో పుట్టి , అతి గొప్ప స్థాయికి ఎదిగిన మహోన్నత వ్యక్తి అని ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారుకార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ జిల్లా గౌడ సంఘాల నాయకులు

# ఏ సమస్య ఉన్నా నిర్భయంగా ఫిర్యాదు చేయండి

**● తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, జూనియర్ కళాశాల మరిపెడ బంగ్లా నందు పోలీస్ వారి అవగాహన సదస్సు" ● సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ విద్యార్థి దశ నుండి ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలి**

**మరిపెడ:-ఆగష్టు 18:** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశానుసారంగా మహిళల, విద్యార్థినిల భద్రతకు సంబంధించి ఏ సమస్య ఉన్న నిర్భయంగా షీ టీం ను లేదా పోలీసులను సంప్రదించాలని షీ టీం ఎస్సై సునంద మరియు మరిపెడ బంగ్లా పోలీస్ స్టేషన్ సెకండ్ ఎస్ఐ కోటేశ్వరరావు సంయుక్తంగా పోలీస్ కళాబృందంతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించినారు.మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లా లోని తెలంగాణ గిరిజన సంక్షేమం గురుకుల బాలుర పాఠశాల అండ్ కళాశాల నందు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో షీ టీమ్ ఎస్ఐ సునందగారు మాట్లాడుతూవిద్యార్థులకు మహిళా రక్షణ షీ టీమ్స్ , ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్స్, భరోసా, హ్యూమన్ ట్రాఫికింగ్ మూఢనమ్మకాలు మరియు బాల్య వివాహాలు మైనర్ డ్రైవింగ్ ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ, ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మహిళలు చిన్నపిల్లల రక్షణ విషయంలో పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని,ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. జిల్లావ్యాప్తంగా షీ టీమ్స్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటాయని సూచించారు. మహిళలను, యువతులను వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని మైనర్ బాలికలపై ఎవరైనా అఘాయిత్యాలకు పాల్పడితే ఫోక్సో యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.మహిళలు యువతలు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీమ్స్ లేదా పోలీసు వారిని సంప్రదించాలని కోరారు. వేధింపులపై నేరుగా సంప్రదించలేనివారు షి టీం నెంబర్ 871 2656 935 కు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. విద్యార్థినీ విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, ప్రస్తుతం మహిళలపై వేధింపులు అగయిత్యాలు, ఆర్థిక నేరాలు సోషల్ మీడియా వేదికగా ఎక్కువగా జరుగుతున్నాయి అన్నారు. విద్యార్థులు విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని క్రమశిక్షణ పట్టుదల ఓపికతో కష్టపడితే గొప్ప విజయాలు సాధ్యమవుతాయని ఆయన అన్నారు. చదువుకునే యుక్త వయసులో యువత ప్రలోభాలకు ,ఆకర్షణలకు గురై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పులు చేసే ముందు మీ తల్లిదండ్రులకు కష్టాలను గుర్తు తెచ్చుకోవాలని కోరారు. తల్లిదండ్రులను అర్థం చేసుకొని గౌరవిస్తూ వారి యొక్క కలలను నెరవేరుస్తూ,ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు.మహబూబాబాద్ పోలీస్ కళాబృందం వారి యొక్క పాటలు మరియు మ్యాజిక్ షో ల ద్వారా విద్యార్థులకు మూఢనమ్మకాలు అంటరానితనం బాల్య వివాహాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మరిపెడ బంగ్లా పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ మహేందర్ మరియు హెడ్ కానిస్టేబుల్ ఉమామహేశ్వరరావు మరియు పోలీస్ స్టాప్ జి శ్రీనివాస్, రాజశేఖర్,మహబూబాబాద్ పోలీస్ కళాజాత బృందం సభ్యులు సతీష్ కుమార్, తిరుపతి,పృథ్వీరాజ్, షీ టీం సిబ్బంది అరుణ పార్వతి రమేష్ సౌభాగ్య,భరోసా లీగల్ అడ్వైజర్ సాహిత్య హ్యాండ్ టు యు మెన్ రాఫ్కింగ్ యూనిట్ ఉమెన్ కానిస్టేబుల్ సుప్రజ, తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ మాలోత్ సోమాజి అధ్యాపక బృందం మరియు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగ మేళ



**మహబూబాబాద్:- ఆగస్ట్.18:** జిల్లాలోని నిరుద్యోగ అభ్యర్థులకు ఫ్లిప్ కార్ట్ సంస్థ నందు మహబూబాబాద్ జిల్లాలో డెలివరీ బాయ్స్/ గర్ల్ గా పనిచేయుటకు పదవ తరగతి ఆ పైన చదివిన అభ్యర్థులకు ఉద్యోగవకాశాలను కల్పించుటకు తేది:18.8.2025 న జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి. రజిత నేడు ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు డ్రైవింగ్ లైసెన్స్, బైక్, స్మార్ట్ ఫోన్ తప్పనిసరిగా కలిగి ఉండాలని అన్నారు. అర్హత ఆసక్తి కల్గిన అభ్యర్థులు జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం లో జరుగు జాబ్ మేళా కు విద్యార్హత సర్టిఫికేట్లతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ వివరాలతో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని ఆమె సందర్భంగా పేర్కొన్నారు.మరిన్ని వివరాలకు హెచ్.ఆర్ యం.. భాస్కర్ ఫోన్ నెం. 9398991458 ద్వారా సంప్రదించి వివరాలు పొందవచ్చునని తెలిపారు.

# గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో వైభవంగా గంగ తేప్పోత్సవం

**● వేడుకలకు హాజరైన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ● కేంద్ర మాజీ మంత్రి, మాజీ గవర్నర్ బిజెపి సీనియర్ నేత బండారు దత్తాత్రేయ ● ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, దానం నాగేందర్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ● తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ డెవలప్మెంట్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ● మహేందర్ పూస నరసింహ ఆధ్వర్యంలో...**




**హైదరాబాద్, ఆగస్ట్ 18 :** సంప్రదాయ మత్స్యకారులైన బెస్త గూండ్లల కుల దైవం గంగమ్మ తల్లి గంగ తేప్పోత్సవం రాష్ట్ర గంగపుత్ర సంఘాల అధ్యక్షులు గడప శ్రీహరి ఆధ్వర్యంలో హైదరాబాద్ మహా నగరంలో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో రాష్ట్ర నలు మూలల నుంచి వచ్చిన గంగపుత్ర కుల బందువులు, గంగపుత్ర రాష్ట్ర సంఘాల నాయకులు, మహిళా గంగపుత్ర సంఘాల నాయకులు, ప్రముఖ ప్రజా ప్రతినిధులు, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్, కేంద్ర మాజీ మంత్రి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఫిషరీస్ డెవలప్మెంట్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ ఎంపి హనుమంత్ రావు, రాష్ట్ర అధ్యక్షులు మల్కు మహేందర్ బాబు బెస్త, ప్రధాన కార్యదర్శి పూస నరసింహ్మా బెస్త, రాష్ట్ర అధ్యక్షులు దీటి మల్లయ్య, రాష్ట్ర అధ్యక్షులు మంగళపెల్లి శంకర్, రాష్ట్ర అధ్యక్షులు దేశబోయిన రఘు, రాష్ట్ర యువజన అధ్యక్షులు ఏఎల్ మల్లయ్య సుధాకర్, నగర గంగపుత్ర సంఘం అధ్యక్షులు చాట్ల సదానంద్ వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు మహిళ అధ్యక్షురాలు కొప్పు పద్మ వారి కార్యవర్గం, యువకులు విద్యార్థులు విద్యావేత్తలు ప్రోపెసర్లు వ్యాపార వేత్తలు వృత్తి దారులు మత్స్య సోసైటీల అధ్యక్షులు వేల సంఖ్యలో తరలి వచ్చి గంగ పుత్రుల ఆరాధ్య దైవం గంగమ్మ తల్లికి బోనమెత్తి తెప్ప సమర్పణ చేయుటకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గంగపుత్రులు, గంగ పుత్రికలు పెద్ద ఎత్తున హాజరు అయ్యారు. ఖైరతాబాద్ గంగపుత్ర సంఘం ప్రాంగణం నుండి మొదలైన గంగతేప్పోత్సవ వేడుక ఏడు గుళ్ళ గుడి నుండి ఐదు వందల బోనాలతో గంగపుత్ర మహిళలు శోభాయమానంగా మొదలైన శోభాయాత్ర శివ సత్తుల నృత్యాలాతో, పోతారాజుల విన్యాసాలతో, వల గొడుగు శోభతో అంగరంగ వైభవంగా జై గంగమ్మ తల్లి, జై గంగ పుత్ర నినాదాలతో రోడ్లన్నీ ఇసుక పోస్తే రాలానంత గంగపుత్రులతో ఖైరతాబాద్ బడా గణేష్ వినాయకుని మండపం మీదుగా నెక్లేస్ రోడ్డు లోని గంగమ్మ దేవాలయంకు పెద్ద ఎత్తున వివిధ జిల్లాల నుండి వచ్చిన భక్తులతో శోభాయాత్ర కళ్ళు చెదిరేలా జరిగింది. గంగమ్మ గుడి వద్ద పూజ కార్యక్రమం, తెప్ప సమర్పణ భక్తి శ్రద్ధలతో గంగపుత్రులు సమర్పించుకున్నారు.

## బహుజన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**- మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్. మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్**



**మేడ్చల్ మల్కాజ్గిరి/మేడిపల్లి: బోడుప్పల్,ఆగస్టు18 :** తెలంగాణ పోరాట యోధుడు, బహుజనుల ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో పాపన్న చిత్రపటానికి ఘనంగా పూలమాలలు వేసి,మాజీ ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, కొత్త కిషోర్ గౌడ్ మాట్లాడుతూ, "సామాన్య కల్లు గీత కుటుంబంలో జన్మించిన పాపన్న, మొఘల్ చక్రవర్తులు, జాగీర్దార్ల నిరంకుశ పాలనను ఎదిరించిన అసామాన్యుడు" అని కొనియాడారు.స్థానిక నాయకులు, వివిధ శ్రేణుల నాయకులు పాల్గొన్న ఈ సందర్భంగా పాపన్న గౌడ్ కు ఘనమైన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్త,మాజీ కార్పొరేటర్లు దానగళ్ల యాదగిరి,సుమన్ నాయక్,చీరాల నర్సింహ, శ్రీధర్ గౌడ్, మరియు నత్తి మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కో బస్తా రూ.320 నుంచి రూ.340 వరకు విక్రయం

**● అంతపెట్టి కొనలేమని పీఏసీఎస్ కార్యాలయం రైతుల ధర్నా ● అక్కడ అరకొరగా సరఫరా.. ఇండెంట్ పెట్టినా రాలేదని సమాధానం ● బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రైతులతో ధర్నా ● మండల అధ్యక్షులు సతీష్**

**నరసింహులపేట ఆగష్టు 18:** మండల కేంద్రానికి గత పది రోజుల నుండి యూరియా రావడంలేదని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రైతులతో ధర్నా నిర్వహించినట్లు బిజెపి పార్టీ మండల అధ్యక్షులు సతీష్ అన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ యూరియాను కొందరు అక్రమార్కులు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారు. ఒక్కో బస్తా రూ.320 నుంచి రూ.340వరకు విక్రయిస్తున్నారు. రూ.266.50లకు విక్రయించాల్సిన బస్తాను ఇంత ధర పెట్టి కొనలేమని రైతులు పీఏపీఎస్‌లకు పరుగులు తీస్తున్నారు. అక్కడ అరకొరగా పంపిణీ చేయడంతో ఇది సరిపోదని సిబ్బందితో వాదనకు దిగుతున్నారు. ఇండెంట్ పెట్టాం వస్తుందని చెప్పడంతో పీఏపీఎస్‌ల వద్దే పడిగాపులు పడుతున్నారు.రెండు కట్టలే ఇస్తామనడంపై ఆగ్రహంమండలానికివచ్చిన యూరియాను గుట్టుచప్పుడు కాకుండా బ్లాక్ చేయడంతో రైతులు అధిక ధరలకు బ్లాక్ మార్కెట్‌లో ఒక్కో కట్టను రూ.340, ఆపైన ధరకు కొనుగోలు చేయలేక రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు పీఏసీఎస్ పరిదిలో 22 గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల పరిధిలో సుమారుగా 30వేల ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఈ పీఏసీఎస్‌కు రైతులు యూరియా కావాలని వెళ్తే ఇండెంట్ పెట్టి చాలా రోజులైందని, ఇంతవరకు రాలేదని అక్కడి వెనుదిరుగుతున్నారు. యూరియా కోసం పీఏసీఎస్ వద్దకు వచ్చిన రైతులకు సమాధానం చెప్పలేకపోతున్నామని, ఇక్కడి డిమాండ్‌కు అనుగుణంగా యూరియాను తమ సొసైటీకి ఇవ్వాలని పీఏసీఎస్ కార్యాలయం ముందు రైతులు యూరియా రైతులకు ఎందుకు ఇవ్వమని సభ్యులు కోరుతున్నారు. ప్రతి వారం రోజుల నుండి రైతులను కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని ఆయన అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల ఏఓ అధికారి స్పందించి పలు ఫెర్టిలైజర్ షాపులలో తనిఖీలు నిర్వహించి రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేనియెడల జిల్లా కలెక్టర్కు వినతిపత్రం ఇస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సత్యనారాయణ తో పాటు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



తెలంగాణ
తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం

# విద్యార్థి సంఘాల ప్రవేశంపై జారీ చేసిన ఉత్తర్వుల్ని ఉపసంహరించుకోవాలి

**● అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసనలు వ్యక్తం చేసిన విద్యార్థి సంఘాలు ● విద్యార్థి సంఘాలపై ప్రభుత్వం చీకటి జీవోలు ఇవ్వడం దారుణం ● వైఎస్సార్ సీపీ నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు, గుమ్మల్ల సాయికుమార్ రెడ్డి డిమాండ్**



**చెన్నూరు ఆగస్టు, 18:**–విద్యార్థి సంఘాలపై ప్రభుత్వం జారీ చేసిన చీకటి జీవోలు ఉపసంహరించుకోవాలని విద్యార్థుల భవిష్యత్తుకు పూర్తి భరోసా కల్పించాలని, వారికి ప్రభుత్వ హాస్టల్ల ల్లో మంచి వసతులు కల్పించాలని అక్కడ జరుగుతున్న చిన్న చిన్న తప్పులను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమే విద్యార్థి సంఘాల ముఖ్య ఉద్దేశమని అందుచేతనే వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని సాంఘిక సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేసి అక్కడి లోపాలను ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా ద్వారా, ప్రభుత్వానికి చేరవేయడమే దీని ఉద్దేశమని అంతే తప్ప ఎవర్ని వ్యక్తిగతంగా ఉద్దేశించినవి కాదని అలాంటిది విద్యార్థి సంఘాలు విద్యార్థుల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవడం తప్పా! దీనికే ప్రభుత్వానికి ఉలిక్కి పాటుఎందుకని వైఎస్ ఆర్ సి పి నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు గుమ్మల్ల సాయికుమార్ రెడ్డి అన్నారు. ఈ చీకటి జీవోల విషయమై కడప ఆర్టిసి బస్టాండ్ లోని వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నిరసనలు వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల సమస్యలపై ఆయన చెన్నూరు లో విలేకరులతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన పదిహేను నెలల్లోనే విద్యారంగాన్ని పూర్తిగా భ్రష్ట పట్టించిందని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలు బహిర్గతం అవుతాయనే భయంతోనే విద్యార్థి సంఘాలని ప్రభుత్వ విద్యాసంస్థల్లోకి రాకుండా చీకటి ఉత్తర్వులిచ్చిందని మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యార్థి సంఘాలతో సమావేశాలు నిర్వహించిన విద్యాశాఖ మంత్రి లోకేష్ నేడు ఇలాంటి ఉత్తర్వులివ్వడం ఏంటని ఆయన మండిపడ్డారు. పాఠశాలల్లో విద్యార్థులకిచ్చిన బ్యాగులు నెల రోజుల్లోనే చిరిగిపో గా మధ్యాహ్న భోజనం అత్యంత నాసిరకంగా ఉన్నది ఆంగ్ల బోధన అటకెక్కిందని సర్దుబాటు పేరుతో ఉపాధ్యాయుల్ని కుదించి పాఠశాలల్ని రద్దు చేసిన ఘనత ఈ కూటమి ప్రభుత్వాన్ని దని ఆయన ఎద్దేవ చేశారు. నాడు, నేడు రద్దు చేసి పాఠశాలల్ని నీర్వీర్యం చేసి ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో కనీస వసతుల్ని కల్పించ పోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి సమస్యలన్నీ విద్యార్థి సంఘాల దృష్టికి వస్తాయనే లోకేష్ ఇలాంటి ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఆయన ప్రభుత్వం తీరును విమర్శించడం జరిగింది. విద్యార్థుల సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి వాటి సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు చేసేది విద్యార్థి సంఘాలే అన్నారు. మెగా పేరెంట్, టీచర్ మీటింగ్ లని రాజకీయ కార్యక్రమాలుగా మార్చింది చంద్రబాబు, లోకేష్ లే అని తీవ్రంగా వారు కూటమి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. రాష్ట్రంలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో కలుషితాహారం వల్ల విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్నారని ఈ విషయాలను సమగ్రంగా అధ్యయనం చేసి ప్రభుత్వానికి తెలియచేస్తామనే ప్రభుత్వం విద్యార్థి సంఘాలపై కఠిన ఆంక్షలు విధించడం జరుగుతుందని ఆయన తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో లోకేష్ విద్యార్థి సంఘాలతో మా విషయాలు ముఖాముఖిలు నిర్వహించడం జరిగిందన్నారు. అప్పటికే వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు ఏమేమి చేయాలో అవన్నీ కూడా ఆలోచించి ఆచరణలో పెట్టడమే కాకుండా విద్యారంగానికి ఆయన విశేష కృషి చేయడం జరిగిందన్నారు. అప్పట్లో లోకేష్ విద్యార్థులకు, నిరుద్యోగులకు ఎన్నో హామీలు ఇచ్చి ఇప్పుడు ఆ హామీలను తుంగలో తొక్కి ప్రశ్నించే వారిని ప్రశ్నించకుండా జీవోలు తీసుకురావడంలో ఆంతర్యమేమిటని ఆయన ప్రభుత్వ తీరును నిలదీశారు. ప్రభుత్వంలో ఉండే ఒక రకంగా, ప్రభుత్వంలో లేకుంటే ఇంకో రకంగా మాట్లాడడం సరికాదన్నారు. గత జగన్ హయాంలో సంక్షేమ కార్యక్రమాల గురించి విద్యార్థి నేతలు విద్యార్థులతో మాట్లాడే స్వేచ్ఛ ఉండేదని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేసారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ఇటువంటి అప్రజాస్వామికమైన ఉత్తర్వులు ఐదేళ్లలో సీఎం గా ఉన్న జగన్ మోహన్ రెడ్డి ఇవ్వలేదని తెలిపారు. డా. బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన ప్రజాస్వామిక హక్కుల్ని లోకేష్ కాలరాస్తున్నారని తెలిపారు. విద్యాసంస్థల్లోకి విద్యార్థి సంఘాలు రాకూడదంటూ పాఠశాల విద్యా శాఖ, ఇంటర్మీడియట్ బోర్డు జారీ చేసిన ఉత్తర్వుల్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు వెంకటేష్, వైయస్సార్ టి యు సి జిల్లా అధ్యక్షులు మల్లూరి జాషువా, కడప నగర ఎస్సీ విభాగం అధ్యక్షులు కంచుపాటి బాబు , రాష్ట్ర కార్యదర్శి సందీప్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి శ్యామ్ ,విద్యార్థి విభాగం కడప నగర ఉపాఅధ్యక్షులు జబ్బార్, విద్యార్థి విభాగం నాయకులు విష్ణు,హేమంత్,అనిల్,ప్రవీణ్, సునీల్ , ఎస్సీ విభాగం నాయకులు సంపత్,బుజ్జి, వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ హామీల అమలుకు కృషి చేయండి

**ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డికి యుటిఎఫ్ వినతి**




**చెన్నూరు కడప ఆగస్టు, 18:**–కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కృషి చేయాలని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి యుటిఎఫ్ కడప జిల్లా శాఖ విజ్ఞప్తి చేసింది. సోమవారం ఉదయం యుటిఎఫ్ నేతలు పులివెందులలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిని ఆయన గృహంలో కలిసి విద్యారంగం, ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ ప్రభుత్వంతో చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలను ఇచ్చిందన్నారు. కూటమి పెద్దలు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకొస్తే తమ సమస్యలు పరిష్కారమవుతాయనే ఆశతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు సహకరించారన్నారు. ప్రభుత్వం కొలువై ఏడాదికాలం దాటినా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టిసారించలేదన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను ఆరు నెలల్లోగా చెల్లిస్తామన్న ప్రభుత్వం కేవలం 6000 కోట్ల రూపాయల మాత్రమే చెల్లించిందన్నారు. ఇంకా 20వేల కోట్ల రూపాయలకు పైగా బకాయిలు చెల్లింపులకు నోచుకోలేదన్నారు. 12వ పిఆర్సీ అమలులో తీవ్ర జాప్యం జరుగుతున్నదని పేర్కొన్నారు. తక్షణం పిఆర్సీ కమిషన్ నియమించేందుకు చర్యలు తీసుకోవాలని, పిఆర్సీ అమలయ్యే వరకు 30 శాతం మధ్యంతర భృతిని చెల్లించాలని కోరారు. నాలుగు డిఏలు పెండింగ్ లో ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం వాటిని ప్రకటించకపోవడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు పెరిగిన ధరలతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, మెరుగైన పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామన్న పాలకులు ఆ వైపుగా ఆలోచనే చేయడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ ను అమలు చేసి అన్ని కేడర్ల ఉపాధ్యాయులకు ప్రమోషన్లను చేపట్టాలని, హై స్కూల్ ప్లస్ లను కొనసాగిస్తూ, వాటిలో ఖాళీగా ఉన్న పీజీటీ పోస్టులను తక్షణం భర్తీ చేయాలన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలో కొస్తే ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. ఉపాధ్యాయులను నిరంతరం బోధనేతర కార్యక్రమాల్లో భాగస్వాములు చేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను అందకుండా చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మేటివ్, సమ్మేటివ్ అసెస్మెంట్ విధానం విద్యార్థులను పరీక్షించే విధంగా కాకుండా ఉపాధ్యాయుల సహనాన్ని పరీక్షించే విధంగా ఉన్నాయని, కావున పాత పద్ధతిలోనే పరీక్షలు కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన అసెస్మెంట్ బుక్లెట్ విధానం వల్ల ఉపాధ్యాయుల బోధనకు తీవ్ర ఇబ్బందికరంగా ఉన్నదన్నారు. విద్యార్థుల స్థాయికి మించిన ప్రశ్నాపత్రము, పరీక్షల నిర్వహణ విధానం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర విద్యాశాఖ అధికారుల వైఖరి వల్ల ప్రభుత్వ విద్యా రంగం గందరగోళంగా తయారైందని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంకు సమాంతరంగా తెలుగు మీడియాన్ని కొనసాగించాలని, పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు అభీష్టం మేరకు మాధ్యమాన్ని ఎంపిక చేసుకునే అవకాశాన్ని కల్పించాలన్నారు. ఉపాధ్యాయులకు అంతర్ జిల్లా బదిలీలను నిర్వహించడంతోపాటు, మండల విద్యాశాఖ అధికారులకు బదిలీలను చేపట్టాలన్నారు. డిఇఓ పూల్ లో ఉన్న భాషోపాధ్యాయులకు, పీఈటీలకు ప్రమోషన్లు కల్పించాలన్నారు. జీవో 302 ను పునరుద్ధరించి గతంలో ఉన్న విధంగానే జూనియర్ లెక్చరర్స్ ప్రమోషన్లు చేపట్టాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులను మంజూరు చేయాలని, కేజీబీవీ పాఠశాలల్లో పార్ట్ టైం పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది జీతాల చెల్లింపుకు తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఆర్థిక సమస్యల వల్ల సమస్యల పరిష్కారం జాప్యం జరుగుతున్నదని, ముఖ్యమంత్రి తో, విద్యాశాఖ మంత్రి తో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చెరుకూరి శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ.డి.దేవదత్తం, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సూచనలు పాటించి పంటలను కాపాడుకోండి

**దేవనకొండ ఆగస్టు 18:–** కొన్ని రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు పొలాల్లో వర్షం నీరు నిల్వ ఉండకుండ ఎప్పటికప్పుడు బయటకు వదలి పంటలను కాపాడుకోవాలని, అలాగే వ్యవసాయ అధికారుల సూచనలు సైతం పాటించాలని దేవనకొండ మండల వ్యవసాయ అధికారిని ఉషారాణి రైతులకు సూచించారు. సోమవారం ఆమె సందర్భంగా దేవనకొండ మండలంలోని పలు వ్యవసాయ పొలాలను పరిశీలించారు. ఎక్కువ వర్షాల వల్ల నీళ్లు నిలువ ఉంటే మొక్కల వేర్లు కుళ్ళిపోతాయని, పంటకు పోషకాలు లోపం వస్తుందన్నారు. అందు కోసం పొటాషియం నైట్రేట్ 20జి, 10జి మెగ్నీషియం సల్ఫేట్ , ఒక లీటరు నీటిలో కలిపి వారానికి ఒక సారి చొప్పున మూడు సార్లు పిచికారీ చేసుకోవాలి.పూత పిందె రాళ్లకొండ 4 ఎం.ఎల్, ప్లానోఫిక్స్ 20 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి. ఒక ఎకరానికి 40 ఎం.ఎల్ మించకుండా ప్లానోఫిక్స్ పిచికారీ చేయరాదు.మొక్కలకు కాయలు నల్లబడటం గమనించి నట్లయితే 1 లీటర్ నీటిలో 2జి కార్బండిజం 2జి మంకోజెబ్ లేదా 3జి కాప్రాక్సిక్లోరైడ్ వారానికి ఒక సారి చొప్పున మూడు సార్లు పిచికారీ చేసుకోవాలి.ఆముదం పంట లో కంకి పై బూజు తెగులు గమనించి నట్లయితే ఒక లీటరు నీటిలో 2 జి కార్బండిజం లేదా 2జి టేబుకనజోల్ వారానికి ఒక సారి చొప్పున మూడు పిచికారి చేసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ సిద్ధ రామేశ్వర స్వామి,శ్రీ నాగ నాథలింగేశ్వర స్వామి రథోత్సవం



**ఆలూరు ఆగస్టు 18:–** ఆలూరులోని శ్రీ సిద్ధ రామేశ్వర స్వామి రథోత్సవం కన్నుల పండుగ జరిగింది. సోమ వారం ఆలూరు మండలం మొలగవల్లి గ్రామంలో శ్రావణ మాసం చివరి సోమవారం సందర్భంగా గ్రామంలో వెలసిన నాగనాథ లింగేశ్వర స్వామి రథోత్సవం కన్నుల పండుగ గా సాగింది. ఉదయం స్వామి వారికి గోపూజ,రుద్రాభిషేకం, బిల్వపూజ, కుంకుమార్చన అగ్నిహోమం తదితర కార్యక్రమాలు అర్చకులు వెంకటేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి మూల విరాట్ విగ్రహాన్ని దేవాలయం నుండి గ్రామ నడి బొడ్రాయి వరకు ఊరేగించారు.స్వామి వారి ముందు నంది కోలు నాట్యమాడుతూ భక్తులను ఆకట్టుకున్నారు. రథోత్సవంలో యువకులు, మహిళలు, చిన్నారులు, గ్రామస్థులు పాల్గొన్నారు. మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. రథోత్సవం సందర్భంగా ఎస్పై మహబూబ్ బాషా, సిఐ రవి శంకర్ రెడ్డి బందోబస్తు నిర్వహించారు.

## చొల్లేరు వెళ్లే రోడ్డులో హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని కలెక్టర్‌కి వినతిపత్రం

**యాదాద్రి ఆగస్టు 18:** యాదాద్రి యాదగిరిగుట్ట మండలం చొల్లేరు గ్రామంలో కురిసినటువంటి వర్షాలకు రైతులు పడుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం కల్పించాలని చొల్లేరు గ్రామానికి వెళ్లే రోడ్డులో హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని కలెక్టర్ ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.కలెక్టర్ వెంటనే స్పందించి బ్రిడ్జికి అయ్యే ఖర్చుల గురించి ఎమ్మెల్యేతో మరియు ఆర్.బీ డిపార్ట్మెంట్ వారితో డిస్కషన్ చేసి గ్రామస్తులకు శాశ్వత పరిష్కారం అయ్యేలా నిధులు చేకూరుస్తామని చెప్పడం జరిగిందని తెలిపారు.

# ట్రంప్ వ్యవసాయ ఉత్పత్తులపై విధించిన 50 శాతం సుంకాలను ఎత్తివేయాలి

**పత్తికొండ ఆగస్టు 18:–** వ్యవసాయంలోకి కార్పొరేట్ కంపెనీలను రానీయొద్దని, ట్రంప్ విధించిన 50% సుంకాలు వెంటనే ఉపసంహరించుకోవాలని, ఉచిత వాణిజ్య ఒప్పందాలను విరమించాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ పత్తికొండలో స్థానిక నాలుగు స్తంభాల మంటపం వరకు సీపీఐ,ఏ.పి.రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ ధర్నాలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ ఊరేగింపు నాలుగు స్తంభాల మంటపం దగ్గర నిరసన తెలియజేశారు. అనంతరం ట్రంపు, మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ ధర్నాకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి బి సురేంద్ర కుమార్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి.రామచంద్రయ్య మాట్లాడుతూ భారత ప్రభుత్వం సామ్రాజ్యవాద దేశాలతో చేసుకున్న అన్ని స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను పార్లమెంటులో చర్చించాలని, కేంద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశీయ రైతాంగ ప్రయోజనాలకు నష్టం చేసే అన్ని ఒప్పందాలను రద్దు చేయాలని కోరారు. రష్యా నుంచి ముడి చమురును దిగుమతి చేసుకుంటున్నదనే నేపంతో భారత దేశం నుంచి అమెరికాకు ఎగుమతి అవుతున్న వస్తువులపై 50% సుంకాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిడం దుర్మార్గమన్నారు.ఈ విధానాల వల్ల భవిష్యత్తులో పంటలకు మద్దతు ధరలు ప్రకటించే విధానాలను స్వస్తి పలుకుతారని, ప్రభుత్వం ఏజెన్సీల ద్వారా పంటలను కొనుగోలు చేసే అవకాశం భవిష్యత్తులో ఉండదని కార్పోరేట్ సంస్థలకు ఊడిగం చేసే పద్ధతుల్లో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.రాజా సాహెబ్ మాట్లాడుతూ ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్లో ధరల స్థిరీకరణ నిధికి నిధులు తగ్గించిందని, ఎరువుల ధరలు ముఖ్యంగా కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెరిగాయని,




వ్యవసాయ పరికరాల సబ్సిడీకి కోత పెట్టిందన్నారు. 10 సంవత్సరాలు పైబడిన ట్రాక్టర్లను వినియోగించరాదని నిషేధించడం అన్యాయమన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్పొరేట్ వ్యవసాయం వలన ఎక్కువగా నష్ట పోయేది, కౌలు రైతులేనన్నారు. కౌలురైతులను ఆదుకోవడానికి దేశ వ్యాప్తంగా సమగ్రమైన నూతన కౌలు చట్టాన్ని తీసుకురావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విచ్చలవిడిగా, బలవంతంగా భూసేకరణ చేసి రైతుల దగ్గర భూములను గుంజుకోవటం దుర్మార్గమన్నారు.బలవంత భూసేకరణను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అభివృద్ధి చెందిన పెట్టుబడిదారు దేశాలు ఇస్తున్న సబ్సిడీలతో మన దేశానికి వ్యవసాయ ఉత్పత్తులు దిగమతి అవుతున్నాయని, దీనివల్ల మన దేశంలో వ్యవసాయ రంగం దెబ్బతింటుందని వీటిని నియంత్రించాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే తిమ్మయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎం కారన్న,వెంకట రాముడు సిపిఐ పత్తికొండ మద్దికేర మండల కార్యదర్శి లు యు కారు మంచి, నాగరాజు, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, ఎఐటియుసి తాలూకా అధ్యక్షులు నెట్టికంటయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పెద్దమని సిద్దు సిపిఐ మండల సహాయ కార్యదర్శులు జోలపురం కాశి, ఈ. గిడ్డయ్య గౌడు, సిపిఐ పట్టణ సహకార దర్శి ఎం కే సుంకన్న, సిపిఐ రైతు సంఘం నాయకులు గుండు భాషా, చదువుల కాశీనాథ్, అల్లాఫ్, పెద్దయ్య, శివ, వీరేష్, రవి, శ్రీరాములు, కోదాడ రాముడు, నాగిరెడ్డి, హనుమన్న తదిరులు పాల్గొన్నారు


## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



**కర్నూలు ఆగస్టు 18:–** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. కర్నూల్ కొత్తపేటలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 83 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శ్రీ హుస్సేన్ పీరా , సీఐ లు పాల్గొన్నారు.

## ఒక సామాన్య ఆటో డ్రైవర్ ఇంట్లో చోరీ

● రూపాయ రూపాయ పోగేసి కష్టపడి కూడపెట్టిన సొమ్ము సార్ ● దయచేసి నాకు న్యాయం చేయండయ్యా



**గాలివీడు ఆగస్టు 18:–** గాలివీడు మండలం గాలివీడు గేటు దగ్గర ప్రధాన రహదారి పై నుండి గౌతం స్కూల్ కు వెళ్లే వీధిలో, పాఠశాల సమీపంలో నివాసం ఉంటున్న ఆటో డ్రైవర్ మల్లయ్య శనివారం ఉదయం వారి కుటుంబ సభ్యుల తో కలిసి భందువుల వివాహ వేడుకకు వెళ్లి ఆదివారం సాయంత్రం తిరిగి వచ్చి చూడగా తలుపులకు తాళాలు బద్దలు కొట్టి ఉండడం చూసి ఖంగుతిన్నారు. లోపలికి వెళ్లి చూడగా కబోర్డులు తెరిచి ఉన్నాయి, బట్టలను చిందరవందరగా పడవేసి ఉండడం చూసి ఖంగారుపడి డబ్బులు పెట్టిన చోటును, బంగారు పెట్టిన చోటును, పరిశీలించగా అపహరణకు గురైందని గ్రహించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న మండల ఎస్సై పి రామకృష్ణ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకొని పరిశీలించారు. పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బాధితులు చెప్పిన కథనం మేరకు నాలుగు తులాల బంగారు, ఎనిమిది తులాల వెండి, మూడు లక్షల నగదు, అపహరణకు గురైనట్టు తెలిసింది ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఆయన తెలిపారు...

## డిప్యూటీ ఎంపీడీవో.దేవదాస్‌ను సన్మానించిన తహాశీల్దార్. ఎంపీడీవో

**బొమ్మనహల్ ఆగస్టు 18:–**స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న డిప్యూటీ ఎంపీడీవో దేవదాస్.79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో.శుభ సందర్భంగా.ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్,ఇన్చార్జి కలెక్టర్ శివ నారాయణ శర్మ,చేతుల మీదుగా ఉత్తమ డిప్యూటీ ఎంపీడీవో గా.అవార్డు అందుకున్న సందర్బంగా,మండల తహశీల్దార్ మునివేలు.ఎంపీడీవో. విజయభాస్కర్.శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో దేవదాసు మాట్లాడుతూ.ఈ అవార్డులు, మరింత బాధ్యతను పెంచుతున్నాయి. అన్నారు.అదేవిదంగా. మండలంలోని ఉన్న సిబ్బంది.అందరూ ప్రోత్సాహం ద్వారానే.ఈ అవార్డును అందుకోవడం జరిగిందన్నారు.



## కె.ఎస్.ఆర్.ఎం. ఇంజినీరింగ్ కళాశాల - ప్రూడెంట్ స్మార్ట్ సొల్యూషన్స్ మధ్య అవగాహన ఒప్పందం




**కడప ఆగస్టు 18:–** కడపలోని కె.ఎస్.ఆర్.ఎం. ఇంజినీరింగ్ కళాశాల (ఆటోనమస్) మరియు ప్రూడెంట్ స్మార్ట్ సొల్యూషన్స్ సంస్థల మధ్య శనివారం ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. వ్యవసాయ రంగంలో ప్రాజెక్టులు, పరిశోధనలు, ఇంటర్న్‌షిప్‌లు, శిక్షణ కార్యక్రమాల రూపకల్పనలో ఈ ఒప్పందం కీలకపాత్ర పోషించనుంది. ఎంఓఎం ద్వారా ప్రూడెంట్ స్మార్ట్ సొల్యూషన్స్ విద్యార్థులకు ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్ అవకాశాలను కల్పించడమే కాకుండా, వ్యవసాయ ప్రాజెక్టుల అమలు కోసం సహకారం, మార్గదర్శకత్వం కూడా అందించనుంది. ప్రాజెక్టుల అమలు పద్ధతి, నాణ్యత ప్రమాణాలు, ఖర్చులు వంటి అంశాలు దశలవారీగా తుది నిర్ణయం తీసుకోబడతాయి.కె.ఎస్.ఆర్.ఎం. కళాశాల విద్యార్థి బృందాలకు విభాగ మెంటర్లను కేటాయించి, నిర్దిష్ట కాలవ్యవధిలో ప్రాజెక్టులు పూర్తి చేయడానికి ప్రోత్సహించనుంది. అదేవిధంగా విద్యార్థులు, అధ్యాపకులకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందజేయనున్నారు.ఈ ఒప్పందం ఆగస్టు 6, 2025 నుంచి అమలులోకి రానుంది తెలిపారు .ఈ కార్యక్రమం లో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి , ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ ప్రసాద్ కాలేజ్ ఎం ఓ యూ విభాగాధిపతి ప్రొఫెసర్ వి. గిరిధర్, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి డాక్టర్ ఎం. వెంకట నారాయణ , ఐ క్యూ ఏ సీ డీన్ డాక్టర్ విజయ కిషోర్ పాల్గొన్నారు.

## మహిళ ఉచిత బస్సు ప్రయాణంపై హర్షం వ్యక్తం చేసిన మహిళలు

● జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్



**వేంపల్లె ఆగస్టు 18 :–**కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్. దాసరి రవిశంకర్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తోందని అన్నారు. సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో మహిళ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పై మహిళా ప్రయాణికులతో మాట్లాడారు. అనంతరం వేంపల్లి నుంచి ప్రొద్దుటూరు కు వెళ్లే ఆర్టీసీ బస్సులో ఆయన ప్రయాణించారు. బస్సు లోని మహిళా ప్రయాణికులను ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడంతో రాష్ట్రంలోని మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు నెలకు 3వేల రూపాయలు వరకు పొదుపు చేసుకునే వెసులుబాటు ఉంటుందని తెలిపారు. మహిళలు బస్సులో ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా ఆధార్ కార్డు కానీ మరేదైన గుర్తింపు కార్డు గానీ వెంట తీసుకెళ్లాలని సూచించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ద్వారా కూటమి ప్రభుత్వం పై సంవత్సరానికి రెండు వేల కోట్ల రూపాయలు ఆర్థిక భారం పడుతున్నప్పటికి ఇచ్చిన హామీని నెరవేర్చిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వృద్ధులకు పింఛన్లు పెంచారని, అలాగే ప్రతి విద్యార్థికి 15.వేల రూపాయలు చొప్పున తల్లికి వందనం పథకం అమలు చేశారని తెలిపారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, రైతులకు 20,000 రూపాయలు పెట్టుబడి సాయం, అన్నా క్యాంటీన్ల ద్వారా పేదలకు తక్కువ ధరకే నాణ్యమైన ఆహారం, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం అభివృద్ధి దిశగా తీసుకెలుతోందని అన్నారు. ఇవన్నీ కేవలం కూటమి ప్రభుత్వానికే సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలపై రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్ తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు



**ప్యాపిలి, ఆగస్టు 18:** త్రైత సిద్ధాంతం–ప్రబోధ సేవా సమితి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. శ్రీకృష్ణుని ప్రతిమను మండపంలో ఉంచి ఉదయం, సాయంత్రం పూజా కార్యక్రమాలు, భగవద్గీత శ్లోకాలు పఠనం చేపట్టారు. ముగింపు కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని హుసేనాపురం గ్రామంలో శ్రీకృష్ణుడి ప్రతిమను ప్రత్యేకంగా అందంగా అలంకరించి గ్రామ వీధుల గుండా పల్లకిలో ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తుల కోలాటాలు, నృత్యాలతో అంగరంగ వైభవంగా పల్లకి సేవ సాగింది.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శివ ప్రసాద్, సుధాకర్ నాయుడు, మధు, పరమేష్, మల్లి, గోపాల్, జమాల్ బాషా, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నిజమైన దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు మంజూరు చేయాలి

● వికలాంగుల సంక్షేమ శాఖ రాష్ట్ర అధ్యక్షులు వంగిమల్ల రంగారెడ్డి



**రాయచోటి ఆగస్టు 18:–** అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టర్ ఆఫీసులో వికలాంగుల సంక్షేమ శాఖ రాష్ట్ర అధ్యక్షులు వంగిమల రంగారెడ్డి ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర నాయకుడు ముప్పాల వెంకటరామరాజు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు బి.రాజశేఖర్ రెడ్డి డిఆర్ఓ డిసిహెచ్ అధికారి ఆంజనేయులు కి వినతి పత్రం సమర్పించడం జరిగింది కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వికలాంగుల కుటుంబాలను గుర్తించి మూడు వేలు పెన్షన్ 6000 10000 15000 ఇవ్వడం జరిగింది అయితే ఐదు ఆరు నెలల తర్వాత ఈ వికలాంగుల సర్టిఫికెట్లు భోగ సున్నాయని అన్నమానాలకు దారి తీసినది అయితే ఈ మధ్యకాలంలో మూడు నాలుగు నెలల నుంచి అన్ని జిల్లాలలో సర్వే చేయడం జరిగింది. ఈ సర్వేలో సర్వేకు వచ్చినటువంటి డాక్టర్లు అవగాహన లేకుండా వచ్చిన వారి దగ్గర ఫైల్ అన్ని తీసుకొని ఎవరు ఫైలు ఎవరికి ఇచ్చినారు తెలియని పరిస్థితి నిజమైన వికలాంగుడా కాదా అని ఆలోచించకుండా నిజమైన వికలాంగులకు నీవు వికలాంగుని కాదని ఈ సర్వేలో పర్సంటేజీ కేవలం తగ్గించడమనేది దారుణమైన విషయం ఈ దివ్యాంగుల సంఘాల అందరం కూడా కూటమి ప్రభుత్వం మన కుటుంబాలకు న్యాయం చేసే విధంగా మనకు పింఛన్ మంజూరు చేసినారని అందరం కూడా ఏకీభవించి ఆరోజు పాలాభిషేకం చేయడం జరిగింది. మా కుటుంబాలకు అన్యాయం జరగదని సదరం సర్టిఫికెట్లు పోతే పోనీ మా కుటుంబాలకే మేలు జరుగుతుందని ఆ రోజు మేము భావించడం జరిగింది. అయితే తీరా సర్వే పూర్తి అయిన తర్వాత నిజమైన వికలాంగులు కూడా నీవు వికలాంగుని కాదని ఈ డాక్టర్లు ఈ విధంగా ఇచ్చారో మాకు అర్థం కావడం లేదు ఇప్పుడు జరిగినటువంటి సర్వేలో మా వికలాంగుల కుటుంబాలకు తీవ్రమైన అన్యాయం జరుగుతా ఉంది మేము కుల సంఘాలుగా ప్రభుత్వాలకు ఒకటే తెలియజేస్తున్నాం ఇది మళ్లీ రీ సర్వే పెట్టి నిజమైన వికలాంగులకు సదరం సర్టిఫికెట్లు న్యాయం జరగకపోతే 2016 చట్టం పైన పోరాటాలు చేసి వికలాంగులకు న్యాయం జరిగేంత వరకు మా సంఘాల గుండా పోరాడతామని మరి ఒకసారి ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో మల్ రెడ్డి ఆంజనేయులు బాబు మరి కొంతమంది వికలాంగులు హాజరు కావడం జరిగింది

## జగన్నాథగట్టు జర్నలిస్టుల స్థలాల అభివృద్ధికి కృషి చేయండి

అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వండి

జిల్లా కలెక్టర్ రంజిత్ భాషాను కోరిన ఏపీయూడబ్ల్యూజే నేతలు

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన కలెక్టర్





**కర్నూలు ప్రతినిధి , ఆగస్టు 18:** జగన్నాథగట్టు జర్నలిస్టుల స్థలాల అభివృద్ధికి కృషి చేయాలని ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(ఏపీయూడబ్ల్యూజే) రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోరంట్ల కొండప్ప, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కే నాగరాజు, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎన్ వెంకట సుబ్బయ్య, జిల్లా గౌరవ సలహాదారులు వైవీ క్రిష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి, జిల్లా సహాయ కార్యదర్శి శివరాజ్ కుమార్ జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా ను కోరారు. సోమవారం సాయంత్రం క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.వారు మాట్లాడుతూ.. 2009 లో జగన్నాథ గట్టుపైన జర్నలిస్టులకు ఎకరా రూ.4 లక్షల 15.44 ఎకరాలు మార్కెట్ విలువ ప్రకారం కర్నూలు జిల్లా జర్నలిస్ట్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ కి ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో సొసైటీ నిర్వాహకులు 258 మంది జర్నలిస్టులకు 3.50 సెంట్ల ప్రకారం ప్లాట్లు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే జర్నలిస్టుల స్థలాల్లో ఇళ్లు నిర్మించుకొని నివాసం ఏర్పాటు చేసుకోవడానికి లింక్ రోడ్లు, కాలువలు, మంచినీటి వసతి, విద్యుత్ సౌకర్యం లేదన్నారు. దీంతో ఇన్నేళ్లు గడిచినా ఇళ్ళు నిర్మించలేని పరిస్థితి ఉందన్నారు. ఇళు ్ళ నిర్మించలేదని గతంలోనున్న కలెక్టర్ జర్నలిస్టులకు ఇచ్చిన స్థలాలను రద్దు చేస్తూ ఆదేశాలు ఇవ్వడం, కలెక్టర్ ఆదేశాలపై హైకోర్టుకు వెళ్లడం, కోర్టు ఆదేశాలను కొట్టివేయడం జరిగిందన్నారు. అయినా ఆన్లైన్ లో జర్నలిస్టుల ఇంటి స్థలాలను మార్చి ప్రభుత్వ భూమి గా చేర్చడం జరిగిందన్నారు. ఈ సమస్యను పరిష్కరించి జగన్నాథగట్టు జర్నలిస్టు స్థలాల్లో నివాసం ఏర్పాటు చేసుకోవడానికి కావలసిన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అలాగే చాలా మంది కొత్తగా వచ్చిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేవని, అందరికి ఇళ్ల స్థలాలు ఇచ్చేలా చర్యలు తీసు కోవా లని కోరారు. దీనిపై స్పందించిన అన్ని పరిశీలించి తప్పకుండా జర్నలిస్టులకు న్యాయం చేస్తామ ని చెప్పారు.కలెక్టర్‌ను కలిసిన వారిలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు సుధాకర్, రఫీ, అంజి పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు: ఎస్ఐ మధుసూదన్



**ప్యాపిలి, ఆగస్టు 18:**మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మధుసూదన్ హెచ్చరించారు.బనగాన పల్లి క్రాస్ వద్ద వాహనాలను ఎస్సై మధుసూదన్ సోమవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మధుసూదన్ మాట్లాడుతూ వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. మైనర్లకు వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వవద్దని, సరైన పత్రాలు లేని వాహనాలను, నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డు పై నడిపితే సీజ్ చేస్తామని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, వాహనాలకు ఉన్న పెండింగ్ చలాన్లు కట్టివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు శ్రీనివాసులు, మురళి కృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పార్లమెంట్‌లో ఎన్నికల సంస్కరణలపై చర్చించాలి !




బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వ్యవహారం రచ్చ కొనసాగుతోంది. నిజంగానే ఇందులో లోపాలు ఉంటే పరిశీలించి, పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘంపై ఉంది. అందుకు బీహార్ ఎన్నికల సంఘం వెంటనే కార్యాచరణకు దిగాల్సి ఉంది. ఎందుకంటే దేశంలో ఇన్నేళ్లయినా సమగ్ర ఓటు విధానం లేకుండా పోయింది. రాజకీయ నాయకులు ప్రమేయంతో మార్పులు, చేర్పులు చేయడం అలవాట య్యింది. వ్యవస్థీకృత లోపాలకు ఇన్నేళ్లు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీది ప్రధాన బాధ్యత. అలాగే దానిని కొనసాగిస్తున్న బిజెపిది కూడా. ఈ రెండు పార్టీల పాలనలో కేంద్ర ఎన్నికల సంఘం సర్వస్వతంత్రంగా పని చేయకుండా డమ్మీ పాత్రను పోషించేలా తయారయ్యింది. అలాగే గత పదేళ్లుగా అధికారం చెలాయిస్తున్న మోడీ కూడా ఎన్నికల సంఘాన్ని పటిష్టం చేయకుండా, మరింతగా దిగజారేలా చేస్తూ వచ్చారు. నిజానికి ఓటరు కార్డును పక్కాగా, పకడ్బందీగా రూపొందించడం పెద్ద పనికాదు. ఆధార్, పాన్ కార్డు తరహాలో పక్కాగా ఓటరు కార్డును రూపొందించవచ్చు. కానీ ఎన్నికల సంఘం ఈ తరహా ప్రయత్నాలు చేయడం లేదు. అలాగే ఎన్నికల సంఘం తీరుపై కారాలు మిరియాలు నూరుతున్న రాహుల్ ఎందుకు ఎన్నికల సంస్కరణల పై మాట్లాడడం లేదు. ఎందుకు నిజాయితీగా వ్యవహరించడం లేదు. ఎందుకు పార్లమెంటులో చర్చకు దిగడం లేదు. కేవలం బీహార్ విషయమే గాకుండా మొత్తం ఎన్నికల సంస్కరణలపై మాట్లాడడం ద్వారా, విపక్షనేతగా తన సత్తా చాటుకోవాలి. అలా కాకుండా బీహార్ జాబితాను ముందేసుకుని మాట్లాడితే, ఆ రాష్ట్ర ఎన్నికలు ముగిసాక సమస్య మళ్లీ మొదటికే వస్తుంది. ఎన్నికల జాబితాలో ఎప్పుడు పడితే అప్పుడు ఇష్టం వచ్చినట్లు మార్పులు చేయడం, ఒకే ఇంటినూ వందల సంఖ్యలో ఓట్లు ఉండడం, ఒకే ఇంట్లో ఉన్నవారికి వేర్వేరు పోలింగ్ బూతుల్లో ఓటు కల్పించడం చూస్తున్నాం. నిజానికి దొంగ ఓట్ల సమస్య కూడా ఉంది. దొంగ ఓట్లు వేస్తే ఉరిశిక్ష విధించాలి. పార్టీ మారిన ఎమ్మెల్యేలు అర్హత కోల్పోయేలా చేయాలి. తెలంగాణలో పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేల విషయంలో సుప్రీం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా, ఈ విషయంలో రాహుల్ ఎందుకు మాట్లాడడం లేదో చెప్పాలి. అందుకే ఎన్నికల సంస్కరణలపై రాహుల్ ముందు మాట్లాడాలి. ప్రతిపక్షనేతగా బాధ్యత తీసుకోవాలి. మోడీ సర్కార్‌ను నిలదీయడం కాదు. దేశ భవిష్యత్ కోసం బాధ్యతగల ప్రతిపక్ష నేతగా మాట్లాడాలి. పటిష్టమైన ఎన్నికల విధానం అమలు కావాలంటే సంస్కరణలు రావాలి. ఇందులో ఉన్న లోటుపాట్లకు సంబంధించి అన్ని విషయాల్లో చర్చ జరగాలి. ఈ పార్లమెంట్ సమావేశాల్లో చర్చ జరిగేలా రాహుల్ బాధ్యత తీసుకోవాలి. ఈ పని ఇన్నేళ్లుగా ఎందుకు చేయడం లేదన్నది గమనించాలి. ఇకపోతే ఒక్క శేషన్ కాలంలోనే ఎన్నికల సంఘం గట్టిగా పనిచేసింది. బీహార్ జాబితా వ్యవహారపై సవాల్ చేసిన పిటిషన్లపై విచారణలో భాగంగా దేశ సర్వోన్నత న్యాయస్థానం భారత ఎన్నికల సంఘం రెండు ముఖ్యమైన ఆదేశాలు జారీ చేసింది. ఓటర్ల జాబితా నుంచి తొలగించిన పేర్ల జాబితాను, తీసివేతకు కారణాలతో సహా ప్రచురించాలని తెలిపింది. ఆధార్ కార్డును ఒక ధ్రువీకరణ పత్రంగా అంగీకరించాలని కూడా పేర్కొంది. 'సర్'ను సవాల్ చేసిన పిటిషన్లపై విచారణ ఇంకా కొనసాగు తోంది. అయితే 'సర్'కు సంబంధించి, న్యాయసమీక్ష పరిధిలోకి రాని, అంశాలు అనేకం ఉన్నాయి. ప్రత్యేక సమగ్ర సవరణ లాంటి కార్యక్రమాన్ని గతంలో ఎన్నడూ లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు నాలుగు నెలల ముందుగా నిర్వహించలేదు. జననమరణాలు సహజం. చనిపోయిన వ్యక్తుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడం సమర్థనీయమే. డబుల్ ఓట్లు ఉన్నా, పలు నియోజకవర్గాల్లో ఓటు ఉన్నా తొలగించాల్సిందే. అందుకు ప్రజలను కూడా బద్ధ్యులు చేయాలి. అలాగే 18 సంవత్సరాల నిండిన యువతీ యువకుల పేర్లను ఓటర్ల జాబితాలో విధిగా చేర్చడం కూడా ముఖ్యమే. ఇకపోతే బీహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ తొలిదశను కేవలం 30 రోజులలో ఎందుకు పూర్తి చేశారన్న అనుమానాలు ఉన్నాయి. ప్రత్యేక సవరణలో 64 లక్షల మంది ఓటర్ల పేర్లను జాబితాను తొలగించినట్టు ఈసీఐ వెల్లడించింది. వీరిలో 22 లక్షల మంది 'మరణించి నట్టు', 7 లక్షల మంది పలు ప్రదేశాలలో ఓటర్లుగా నమోదు చేయించు కున్నారని, 36 లక్షల మంది బిహార్ నుంచి శాశ్వతంగా వలస పోయినవారు లేదా ఎటువంటి జాడ తెలియనివారు అని ఈసీఐ పేర్కొంది. నిజంగానే ఇది నిజమైతే సుప్రీం ఆదేశాల మేరకు ఎన్నికల సంఘం వివరాలు ప్రకటించాలి. 36 లక్షల మంది బిహారీలు 'శాశ్వతంగా వేరే ప్రదేశాలకు వెళ్లిపోయారని' లేదా 'జాడ తెలియనివారు' అన్న నిర్ణయానికి ఎన్నికల సంఘం నిర్ణయించడానికి గల ఆధారాలు ఇవ్వాలి. కానీ ప్రస్తుత సవరణ తరవాత తాము ఓటు హక్కు కోల్పోతామేమోనని బిహార్‌లో లక్షలాది ఓటర్లు భయపడుతున్నారు. ఈ ఏడాది చివరలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో తాము ఓటేసేందుకు లేకుండా పోయిందన్న భయంలో ఉన్నారు. నిజానికి ఇలాంటి చిన్నిచిన్న సమస్యలను కూడా పట్టించుకోకుండా ఎన్నికల సంఘం తన పనితీరును కొనసాగించడం సరికాదు. అందుకే ఎన్నికల సంఘం చట్టబద్ధమైన సంస్థగా వ్యవహరించడం లేదన్న విమర్శలు తరచూ వస్తున్నాయి. ఎవరికో ఒకరికి వత్తాసు పలికేందుకు ఎన్నికల సంఘం పనిచేయరాదు. జవాబుదారీ తనం ముఖ్యం. తాను రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థనని గుర్తించాల్సిందే. అలాగే తప్పులు జరిగినప్పుడు ఎన్నికలతో ప్రమేయమున్న ఓటర్లు, అభ్యర్థులు, రాజకీయ పార్టీలకు జవాబుదారీగా కూడా ఉండాలి. బిహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై రాజకీయ పార్టీలు ఆరోపణలు చేసి, పార్లమెంట్‌ను బహిష్క రించడం సరికాదు. కేవలం వాయిదా తీర్మానంలోనే చర్చించాలన్న మూర్ఖపు వాదనా సరికాదు. బీహార్‌తో పాటు మొత్తం ఎన్నికల సంస్కరణలపైనే పెద్ద చర్చ జరగాల్సి ఉంది. దీనికి రాహుల లేదా ఇండియా కూటమి నేతలు సిద్దం కావాలి. పార్లమెంటులో చర్చించడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయి. వాటి ద్వారా చర్చకు వెళ్లాలి. పార్లమెంట్ బహిష్కరణలు, ర్యాలీలు, విమర్శలు, ధర్నాలు,పాదయాత్రలు వంటివన్నీ పాతపద్దతులు. ఇవన్నీ కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్దేశించినవి మాత్రమే. పార్లమెంటులో చర్చ ద్వారా రాజ్యాంగ సవరణకు పూనుకోవాలి. మోడీ ప్రభుత్వంతప్పిదాలు ఉంటే నిలదీయండి. అలాగే గతంలో తమ పాలనకాలంలో జరిగిన తప్పులంటే క్షమాపణలు కోరండి.

---

# వర్షాలతో భారీగా నష్టపోయిన రైతులు

## రెండుసార్లు నాటుకున్నా తప్పని కష్టాలు

## ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్న అన్నదాతలు



**గుంటూరు,ఆగస్ట్18:** రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో 1.50 లక్షల ఎకరాల్లో వరి పైర్లకు నష్టం వాటిల్లగా ఇందులో గుంటూరు జిల్లాలో 70 వేల ఎకరాల్లో పంట నీట మునిగింది. ఇప్పటి వరకు అధికారులు ఎటువంటి ఎన్యూమరేషన్ ప్రక్రియ చేపట్టలేదు. పాలకులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రతి ఏటా పొలాలు ముంపునకు గురికావడం, రైతులు తీవ్ర నష్టాలపాలవడం పరిపాటిగా మారింది. ఈ నేపథ్యంలో రైతులు పంటను కోల్పోయి ఎటూ పాలుపోని స్థితిలో ఉన్నారు. కృష్ణా పశ్చిమ డెల్టాలో ఈ ఏడాది అన్నదాతలకు ఆదిలోనే కష్టాలు ప్రారంభమయ్యాయి. వరిసాగు చేసిన రైతులు ఇప్పటి వరకు రెండుసార్లు వెదపద్ధతిలో విత్తనాలు చల్లగా ఒకసారి వర్షాభావం నష్టం వల్ల , రెండో విడత అతి భారీ వర్షాల కారణంగా పెట్టుబడులు దెబ్బతీశాయి. పంట ఎదుగుదల దశలో వైపరీత్యాల వల్ల ఎకరాకు ఒక్కో రైతు రూ.20 వేల వరకు నష్టపోయారు. ఈ నెల 12, 13 తేదీల్లో కురిసిన అతి భారీ వర్షం వల్ల జిల్లాలోని దాదాపు లక్ష ఎకరాల్లో వరి పొలాలు ముంపునకు గురయ్యాయి. ఇప్పటికే రెండుసార్లు నష్టపోయిన రైతులు మూడోసారి వెదపద్ధతిలో సాగుకు అవకాశాలు లేవని, ఇప్పుడు నాట్లు వేయాలన్నా నారు అందుబాటులో లేదని వాపోతున్నారు. నారుమడులు పోసి నారు తయారు కావాలన్న కనీసం 30 రోజులు సమయం పడుతుందని ఈ లోగా అదునుదాటిపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కృష్ణా పశ్చిమ డెల్టాలో తొలి పంటగా వరి సాగు, రెండో పంటగా జొన్న, మొక్కజొన్న సాగు చేయడం ఆనవాయితీ. ఈ ఏడాది అతివృష్టి, అనావృష్టి పరిస్థితుల పంటను ప్రాథమిక దశలోనే కోల్పోయారు. ప్రధానంగా తెనాలి డివిజన్‌లోని కొల్లిపర, దుగ్గిరాల, పెదకాకాని, మంగళగిరి, తాడేపల్లి, చేబ్రోలు, పొన్నూరు తదితర మండలాల్లో కురిసిన అధిక వర్షాలకు పైరు నీట మునిగి ఎందుకూ పనికిరాకుండాపోయింది. వరితో పాటు- కూరగాయలు, ఆకుకూరల తోటలు దెబ్బతిన్నాయి. పసుపు, కంద పంటలు నీట మునిగాయి. గుంటూరు ఛానల్‌కు గండ్లు పడడం, కొండవీటి వాగు ముంపు వల్ల అధిక నష్టం జరిగింది. కాల్వ కట్టల పటిష్టతపై అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం వల్లే అధిక నష్టం జరిగిందని రైతులు వాపోతున్నారు. మూడ్రోజులపాటు- పొలాల్లో రెండు అడుగుల మేరకు నీరు నిల్వ ఉండడం వల్ల పైర్లన్నీ దెబ్బతిన్నాయి. అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి. ఎకరాకు రూ.20 వేల వరకు ఒక్కో రైతుకు నష్టం వాటిల్లింది. కాల్వల మరమ్మతులు సక్రమంగా జరగపోవడం, పొలాల్లో నీరు బయటకు పోయే అవకాశాలు లేకపోవడం వల్ల పైర్లు నీట మునిగి పూర్తిగా నష్టం జరిగింది.

---

# సిఇసిపై అభిసంశనకు కాంగ్రెస్ సమాయత్తం

## కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ ప్రకటన



**న్యూఢిల్లీ,ఆగస్ట్18:** ఓట్ల చోరీ జరిగిందని ఆరోపిస్తూ ఎన్నికల సంఘం లక్ష్యంగా విపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తోన్న నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్‌పై అభిశంసనకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దానికి సంబంధించి నోటీసును తీసుకువచ్చేందుకు ప్రతిపక్ష సభ్యులు యోచన చేస్తున్నారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఆ వ్యవహారంపై తాము త్వరలో నిర్ణయం తీసుకుంటామని కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ మీడియాకు వెల్లడించారు. సీఈసీని తొలగించాలంటే పార్లమెంట్ ఉభయ సభల్లో మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం. అయితే ప్రతిపక్షాలకు పార్లమెంట్‌లో అంతమంది సభ్యులు లేరు. ఇలాంటి చర్యను బిజెపి కూడా అంగీకరించదు. ఓట్ల చోరీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆందోళన కార్యక్రమం మొదలుపెట్టిన నేపథ్యంలో జ్ఞానేశ్ కుమార్ ఆదివారం ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్‌సింగ్ సంధు, వివేక్‌జోషీతో కలిసి మీడియాతో మాట్లాడారు. రాహుల్ తదితరులు చేస్తున్న ఆరోపణలకు గట్టిగా కౌంటర్ ఇచ్చారు. తన ఆరోపణలపై కాంగ్రెస్ ఎంపీ తగిన ఆధారాలనైనా సమర్పించాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వద్ద ఆధారాలు ఉంటే వారం రోజుల్లో ప్రమాణపత్రం రూపంలో సంతకంతో సమర్పించాలని అల్టిమేటం జారీ చేసారు. అలా చేయనిపక్షంలో ఆరోపణల్ని నిరాధారంగా పరిగణిస్తామని స్పష్టం చేశారు. ఈసీ భుజాలపై తుపాకీ పెట్టి ఓటర్లను లక్ష్యంగా చేసుకొని రాజకీయాలు చేసేవారి ఆటలు సాగవని తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలోనే అభిశంసన వార్తలు వస్తున్నాయి. ఇదిలాఉంటే.. ఓటు- చోరీ అంశంపై చర్చించాలని విపక్షాలు పట్టు-పట్టడంతో ఎంపీల నినాదాల మధ్యే లోక్‌సభ కొనసాగుతోంది. మరోవైపు, రాజ్యసభ మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడింది. బిహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను ఓటు చోరీకి దొరికిన నూతన ఆయుధంగా రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఈమేరకు తన వాట్సప్ ఛానల్‌లో పోస్టు పెట్టారు. గత లోక్‌సభ ఎన్నికల్లో ఓటేసిన వారిని ప్రస్తుత జాబితా నుంచి తొలగించారని ఆరోపించారు.

---

# యూరియా కొరతపై కాంగ్రెస్ వాయిదా తీర్మానం

## కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి

**న్యూఢిల్లీ,ఆగస్ట్18:** దేశవ్యాప్తంగా మరోమారు యూరియా కొరతల ఆందోళన కనిపిస్తోంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. రైతుల క్యూలో నిలబడి యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు. అయితే రాష్ట్రంలో గత కొన్ని నెలలుగా యూరియా కొరత తీవ్ర దుమారం రేపుతుంది. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు వివక్షత చూపిస్తూ.. యూరియా ఇవ్వడం లేదని అధికార పార్టీ నేతలు ఆరోపిస్తుంటే.. అధికారంలో ఉన్న నేతలు యూరియాను బ్లాక్‌లో అమ్ముకున్నారని ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నాయి. ఏది ఎలా పోయినా.. రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నది వాస్తవం. అది రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యమో, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యమో తెలియక రైతులు సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంటు-లో తెలంగాణ కాంగ్రెస్ ఏంపీలు వాయిదా తీర్మానం ఇచ్చారు. వాయిదా తీర్మాన ప్రతిపాదనను లోకసభ సెక్రటరీ జనరల్‌కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పంపారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు తెలంగాణ రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నులు యూరియాను కేంద్రం కేటాయించిందని తెలిపారు. కానీ ఇప్పటి వరకు కేవలం 4.50 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా మాత్రమే సరఫరా చేసిందని చెప్పారు. ఆగస్టు 13వ తేదీ వరకు ఇంకా 6.60 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉందని చామల పేర్కొన్నారు. ఇందువల్ల రాష్ట్రంలో 2.10 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా కొరత ఏర్పడినట్లు- ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పంటలకు అవసరమైన యూరియా దొరకక రైతుల్లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నట్లు- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కొరత ఏర్పడి రాష్ట్రంలో తీవ్ర గందరగోళ పరిస్థితులకు దారితీసినట్లు- వెల్లడించారు. జూన్‌లో రావాల్సిన నైరుతి రుతుపవణాలు ముందుగానే ఈ ఏడాది మే 26న రాష్ట్రానికి వచ్చాయని, దాని వల్ల పంటలు వేయడం మొదలుపెట్టిన రైతులకు సకాలంలో యూరియా అందకపోవడంతో ఆ ప్రభావం పంటలపై తీవ్రంగా పడుతోందని వివరించారు. రాష్ట్రంలో ఉత్పన్నమైన పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని యూరియా కొరత అంశాన్ని లేవనెత్తేందుకు తనకు అనుమతి ఇవ్వాలని చామల కిరణ్ కుమార్ కోరారు. ఈ యూరియా కొరత రైతన్నల వర్షాకాల పంట కలలను చిదిమేయకముందే పరిష్కారం అవుతుందని ఆశిద్దాం.



---

# పునరావాస కాలనీలో సమస్యల తిష్ట

- పట్టింపు లేని కూటమి ప్రభుత్వం
- సమస్యల పరిష్కారం పట్టని నేతలు

**ఏలూరు,ఆగస్ట్18:** పోలవరం ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన గిరిజనలు రోడ్డున పడ్డారు. గొప్పలు చెప్పుకుంటున్న నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు, గత సిఎం జగన్‌లు వారిని కనీసం పట్టించు కోలేదు. పునరావస సమస్యలు పరిష్కరించలేదు. తాజాగా కూటమి ప్రభుత్వం కూడా వారిగురించి ఆలోచించడం లేదు. దీంతో వారు నానాయాతన పడుతున్నారు. ఇప్పటికీ పునరావాస కాలనీలో కనీస సదుపాయాలు లేవు. తాగునీటి ట్యాంక్ నిర్మించినా కనెక్షన్ ఇవ్వకపోవడంతో కిలోమీటరు దూరం నుంచి తాగునీరు తెచ్చు కోవాల్సి వస్తోంది. డ్రెయిన్ల నిర్మాణం మధ్యలోనే వదిలేయడంతో మురుగునీరు నిలిచిపోయి దుర్వాసన వస్తోంది. ఇల్లు నిర్మించి మూడేళ్లు కాకముందే స్లాబుల నుంచి వర్షపు నీరు లీకవుతోంది. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో దోమల బెడద తీవ్రంగా ఉంది. ఇటీవల ఓ యువకుడు జ్వరంతో చనిపోయాడు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందుబాటులో లేకపోవడంతో అవస్థలు పడుతున్నారు.రేషన్ కార్డు పాత గ్రామంలోనే ఉంది. 90 కిలోమీటర్లు వెళ్లి రేషన్ బియ్యం తెచ్చుకోవాల్సి వస్తోంది. ఆటో ఖర్చులు మనిషికి రూ.300 అవుతున్నాయి. ఆధార్, ఓటర్ కార్డులు మా పాత గ్రామంలోనే ఉన్నాయి. శ్రీరామగిరి నుంచి ఇక్కడికి అర్ధాంతరంగా తరలించారు రోడ్లు లేవు. వీధిలైట్లు- వెలగడం లేదు. గర్భిణిని ఆటోలో ఆస్పత్రికి తీసుకువెళ్లాలన్నా అవస్థలు తప్పడం లేదు. మరుగుదొడ్లు తక్కువ ఎత్తులో నిర్మించారు. డోర్లు సొంత ఖర్చులతో ఏర్పాటు-చేసుకున్నాం. దొంగలభయం అధికంగా ఉంది.

# టీంకు కోచ్ మంచి గైడెన్స్ ఇచ్చాడు

## ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ వెల్లడి



గత సంవత్సరం జులైలో టీమ్ ఇండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ సెలక్ట్ అయ్యాడు. అప్పటి నుంచి టెస్ట్ క్రికెట్‌లో భారత్ పెద్దగా విజయాలు సాధించలేదు. టీమ్ సెలక్షన్, స్ట్రాటజీల విషయంలో గంభీర్ ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నాడు. నాలుగు టెస్ట్ సిరీస్‌లలో ఒకే ఒక్క గెలుపు దక్కింది. స్పెషలిస్ట్ ప్లేయర్స్ కంటే ఆల్ రౌండర్లకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం, కీలక బౌలర్లపైనే అతిగా ఆధారపడటం వంటి నిర్ణయాలతో విమర్శలు ఎదుర్కొన్నాడు. ఈ ఛాలెంజెస్ ఉన్నప్పటికీ గంభీర్ మ్యాన్ మేనేజ్‌మెంట్‌లో మాత్రం హైలెట్ అయ్యాడు. యంగ్ ప్లేయర్లను ఇన్‌స్పైర్ చెయ్యడంలో, వారిలోని బెస్ట్‌ని బయటకు తీసుకురావడంలో సక్సెస్ అయ్యాడు. టాప్, సీనియర్ ప్లేయర్లు రోహిత్, కోహ్లీ రిటైర్ అయ్యాక యంగ్ టీమ్ ఇండియాకి కోచ్ మంచి గైడెన్స్ ఇచ్చాడని ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్‌లేటెస్ట్ ఇంటర్వ్యూలో చెప్పాడు. ప్రస్తుతం ఇండియా టీమ్ ట్రాన్సిషన్ ఫేజ్‌లో ఉంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్ ప్లేయర్లు రిటైర్మెంట్ ఇచ్చేశారు. మహ్మద్ షమీ, జస్‌ప్రీత్ బుమ్రా వంటి కీలక బౌలర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండటం లేదు. ఇప్పుడున్న టీమ్‌కి మరీ ఎక్కువ ఎక్స్‌పీరియన్స్ లేదు. కేఎల్ రాహుల్, రిషబ్ పంత్ మాత్రమే ఎక్స్‌పీరియన్స్‌డ్ బ్యాట్స్‌మెన్‌గా ఉన్నారు. బుమ్రా, సిరాజ్ బౌలింగ్ డిపార్ట్‌మెంట్‌ను లీడ్ చేస్తున్నారు. చాలామంది ప్లేయర్లు అరంగేట్రం లేదా లాంగ్ గ్యాప్ తర్వాత తిరిగి వచ్చినవారే. టీమ్ టఫ్ స్పాట్‌లో ఉంది. ఇలాంటి టైమ్‌లో టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ యంగ్ టీమ్‌ను సక్సెస్‌ఫుల్‌గా నడిపిస్తున్నాడని ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ 'రెవ్‌స్పోర్ట్జ్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పాడు. గంభీర్ స్ట్రెంత్ ప్లేయర్స్‌ని మోటివేట్ చేయడంలో ఉందని, అతడు టీమ్ ఇండియాకి ప్రాతినిధ్యం వహించడం గౌరవమని శార్దూల్ చెప్పాడు. యంగ్‌స్టర్స్ టాలెంట్‌పై నమ్మకం ఉంచాడని, టీమ్ మీటింగ్స్‌లో గంభీర్ చెప్పిన మాటలను శార్దూల్ గుర్తుచేసుకున్నాడు. 'దేశానికి ఆడటం మీ అదృష్టం. మీకు నమ్మకం ఉంటే, మీరు ఓడించలేని ప్రత్యర్థి లేదు. ఇది మీ రోజు అయితే, మీరు ఎంతగా కోరుకుంటే, అంతగా విజయం సాధిస్తారు.' అని గంభీర్ చెప్పాడని వివరించాడు. హెడ్ కోచ్ మోటివేషన్‌తో, ఈ మైండ్‌సెట్ ప్లేయర్స్‌లో కనిపించింది. వాషింగ్టన్ సుందర్, నితీష్ కుమార్ రెడ్డి, ఆకాష్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ వంటి యంగ్ ప్లేయర్స్ గంభీర్ గైడెన్స్‌లో డెవలప్ అయ్యారు. ఇండియా వర్సెస్ ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో ఇబ్బంది పడిన శార్దూల్ కూడా గంభీర్ తన కాన్ఫిడెన్స్‌ని బూస్ట్ చేశాడని చెప్పాడు. యంగ్ ప్లేయర్స్‌లోని ఎనర్జీని యూజ్ చేసుకోవడం గంభీర్ విధానం. మోడర్న్ క్రికెట్‌లో, కోచ్ పాత్ర టెక్నికల్ ఛేంజెస్ కంటే, నమ్మకాన్ని పెంపొందించడంలోనే ఎక్కువగా ఉంటుందని గంభీర్ అర్థం చేసుకున్నాడు. తమను తాము నిరూపించుకోవడానికి ఆసక్తిగా ఉన్న యంగ్ ప్లేయర్స్‌కి గైడెన్స్ ఇచ్చాడు. 'యంగ్ ప్లేయర్స్ జట్టులో ఉన్నప్పుడు, వారు ప్రపంచం ముందు తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఏదైనా చేస్తారు. అదే టీమ్ ధైర్యాన్ని పెంచింది. మా జట్టును ముందుకు నడిపించింది' అని శార్దూల్ వివరించాడు.

# ఆసియా కప్‌లో భారత్‌ను ఓడిస్తాం



## పీసీబీ చీఫ్ సెలెక్టర్ ఆకిబ్ జావేద్

పాకిస్తాన్ క్రికెట్ బోర్డు 2025 ఆసియా కప్ కోసం 17 మంది సభ్యుల జట్టును ప్రకటించింది. ఈ సందర్భంగా కొన్ని గట్టి నిర్ణయాలు తీసుకుంది. జట్టు ఎంపికలో ఆశ్చర్యకరంగా బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్, నసీమ్ షా వంటి ప్రముఖ ఆటగాళ్లను సెలెక్టర్లు పక్కన పెట్టారు. పీసీబీ చీఫ్ సెలెక్టర్ ఆకిబ్ జావేద్ ఈ జట్టు సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని భారత జట్టును ఓడించే సామర్థ్యం కలిగి ఉందని ధీమాగా ఉన్నారు. ఇటీవలి పేలవమైన ప్రదర్శనలు ఉన్నప్పటికీ, ఈ జట్టు ఆసియా కప్‌లో భారత్‌ను ఓడించగలదని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. "భారత్‌తో మ్యాచ్‌లు ఎప్పుడూ ఉత్కంఠభరితంగా ఉంటాయి. ఈ 17 మంది సభ్యుల జట్టు ఏ జట్టునైనా ఓడించే సత్తా కలిగి ఉంది. మనం వారిపై ఒత్తిడి చేయకూడదు, కానీ నాకు ఈ జట్టు మీద పూర్తి నమ్మకం ఉంది," అని జావేద్ అన్నారు. యువ ఆటగాళ్లపై నమ్మకం ఉంచి, బాబర్ ఆజం వంటి సీనియర్ ఆటగాళ్లను తప్పించింది. పాకిస్తాన్ సూపర్ లీగ్ ఆటగాళ్ల ఎంపికలో కీలక పాత్ర పోషించిందని జావేద్ తెలిపారు. "మేము సీనియర్ ఆటగాళ్లను పూర్తిగా విస్మరించడం లేదు. ప్రస్తుత ఎంపిక ఆటగాళ్ల అభివృద్ధిని బట్టి జరిగింది. సాహిబ్‌జాదా ఫర్హాన్, సైమ్ అయూబ్, మరియు ఫఖర్ జమాన్‌లను ఉదాహరణలుగా చెప్పవచ్చు. సాహిబ్‌జాదా తిరిగి రాగలిగాడు, సైమ్ కూడా ప్రారంభంలో ఇబ్బంది పడినా తర్వాత రాణించాడు," అని జావేద్ వివరించారు. ఆయన మరింత మాట్లాడుతూ, "ఆటగాడి కెరీర్‌ను ఒక్కసారిగా ముగించలేం. అవకాశాలు ఎల్లప్పుడూ ఉంటాయి. ప్రస్తుతం కొందరు ఆటగాళ్లు, బిగ్ బాష్ లీగ్ వంటి టోర్నమెంట్లలో అనుభవం సంపాదిస్తున్నారు. ఎవరు మెరుగైన ప్రదర్శన చేస్తారో, వారే జట్టులో చోటు దక్కించుకుంటారు," అని జావేద్ స్పష్టం చేశారు. బాబర్ ఆజం జట్టులో చేరని విషయంపై మాట్లాడుతూ, జావేద్ ఇలా అన్నారు: "బాబర్ స్పిన్‌ను ఎదుర్కోవడంలో మరియు స్ట్రైక్ రేట్‌లో కొన్ని అంశాల్లో మెరుగుపడాలని మేము సూచించాము. అతను దానిపై కఠినంగా పని చేస్తున్నాడు. బాబర్ వంటి ఆటగాడు బిగ్ బాష్ లీగ్‌లో ఆడి, టీ20 ఫార్మాట్‌లో మెరుగైన ప్రదర్శన చేయగలడని నమ్ముతున్నాము. అతను అద్భుతమైన ఆటగాడు, అతన్ని విస్మరించడం అసాధ్యం." అని జావేద్ పేర్కొన్నాడు. పాకిస్తాన్ క్రికెట్ జట్టు : సల్మాన్ అలీ అఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్ , ఫహీమ్ అష్రఫ్, ఫకర్ జమాన్, హారీస్ రౌఫ్, హసన్ అలీ, హసన్ నవాజ్, హుస్సేన్ తలత్, ఖుష్దిల్ షా, మహ్మద్ హారీస్ (వికెట్ కీపర్), మహ్మద్ నవాజ్, మహ్మద్ వసీమ్ జూనియర్, సాహిబ్‌జాదా ఫర్హాన్, సైమ్ అయూబ్, సల్మాన్ మీర్జా, షాహీన్ షా అఫ్రిది, సుఫ్యాన్ మొకిమ్

# టీమ్ఇండియా మ్యాచ్‌లకు ఫుల్ డిమాండ్

2025 ఆసియా కప్‌పైనే ప్రస్తుతం క్రీడా వర్గాల్లో చర్చ జరుగుతోంది. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9న ఈ టోర్నీ ప్రారంభం కానుంది. టీమ్ఇండియా హాట్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. సెప్టెంబర్ 10న యూఏఈతో భారత్ తొలి మ్యాచ్ ఆడనుంది. టీ20 ఫార్మాట్లో జరగనున్న ఈ టోర్నీ కోసం క్రికెట్ ఫ్యాన్స్ ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా భారత్ మ్యాచ్‌లకు అత్యంత ఆదరణ దక్కనుంది. 2031 వరకు ఆసియా కప్ ప్రసార హక్కులను, ప్రముఖ స్పోర్ట్స్ నెట్‌వర్క్ సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్స్ ఇండియా 170 మిలియన్ డాలర్లకు సొంతం చేసుకుంది. దీంతో ఈ టోర్నమెంట్ మ్యాచ్‌లన్నీ సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో టెలికాస్ట్ కానున్నాయి. ఇక డిజిటల్‌లో సోనీస్పోర్ట్స్ లో లైవ్ స్ట్రీమింగ్ కానుంది. ఈ క్రమంలో టోర్నీ గురించి ఓ ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ ఆసియా కప్‌లోని మ్యాచ్‌లకు కోట్లలో వ్యూస్ రావడం పక్కా. టీమ్ఇండియా లీగ్, సూపర్ 4తో కలిపి ఆరు మ్యాచ్‌లు ఆడే ఛాన్స్ ఉంది. అందుకే ప్రసారకర్తగా వ్యవహరిస్తున్న సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్స్ భారత్ మ్యాచ్‌లతో భారీ ఆదాయం సమకూర్చుకునే ప్లాన్ చేస్తుందట! ఈ నేపథ్యంలోనే టీమ్ఇండియా మ్యాచ్‌లకు అడ్వర్టైజ్‌మెంట్‌కు భారీ రేటు నిర్ణయించినట్లు తెలుస్తోంది. 10 సెకన్ల యాడ్‌కు రూ.14 నుంచి రూ.16 లక్షలుగా ధర నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. ఇందులో భారత్- పాకిస్థాన్ మ్యాచ్ కూడా ఉండడం మరో హైలైట్.ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఇప్పటికే ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 14న భారత్- పాకస్థాన్ మ్యాచ్ ఆడాల్సి ఉంది. అలాగే సూపర్ 4లోనూ ఈ రెండు జట్లు తలపడే అవకాశాలు ఉన్నాయి. అయితే ఇటీవల ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాక్‌తో మ్యాచ్ ఆడేందుకు టీమ్ఇండియా లెజెండ్స్ జట్టు నిరాకరించింది. ఈ మ్యాచ్‌ను బాయ్‌కట్ చేసింది. దీంతో ఈ టోర్నీలో భారత్- పాక్ మ్యాచ్‌పై సస్పెన్స్ కొనసాగుతోంది. కానీ, ఒకవేళ ఈ హై వోల్టేజ్ మ్యాచ్ ఉంటే మాత్రం, ప్రసారకర్తలకు భారీ ప్రయోజనం చేకూరుతుంది. క్రికెట్‌లో భారత్ - పాక్ మధ్య జరిగే మ్యాచ్‌లకు భారీ రెస్పాన్స్ ఉంటుంది. 2023 ఆసియా కప్‌లో పాక్- భారత్ మ్యాచ్‌ను డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఓ సమయంలో 2.8 కోట్ల వ్యూస్ వచ్చాయి. క్రికెట్ మ్యాచ్‌కు అత్యధికి వ్యూస్ వచ్చిన అదికొద్ది మ్యాచ్‌ల్లో ఇది ఒకటి. ఈ క్రమంలోనే ఈసారి కూడా పాత రికార్డులు బద్దలయ్యే ఛాన్స్ ఉంది.

# మా నాన్నకి క్రికెట్ అంటే అపారమైన ఇష్టం

## శుభ్‌మన్ గిల్ కీలక వ్యాఖ్యలు



అన్ని ఫార్మాట్లకూ సరిపోయే ఆటతీరుతో, సవాళ్లను దాటే ధైర్యంతో, అలరించే షాట్లతో 'విరాట్ తర్వాత ఎవరు' అనే ప్రశ్నకు తానే సమాధానం చెబుతున్నాడు ఈ పంజాబీ యువ సంచలనం శుభ్‌మన్ గిల్. తాజాగా ఇంగ్లాండ్‌పై జరిగిన టెస్టు సిరీస్‌లో అద్భుతమైన బ్యాటింగ్‌తో పాటు కెప్టెన్‌గా కూడా అదరగొట్టాడు. తన ప్రయాణం, తన కలల గురించి చెప్పుకున్న ముచ్చట్లు ఇవే.'మా నాన్నకి క్రికెట్ అంటే అపారమైన ఇష్టం. నిజానికి ఆయనకే క్రికెటర్ కావాలనేది కల. కానీ కుటుంబ పరిస్థితుల కారణంగా సాధ్యం కాలేదు. ఆ కలను నా ద్వారా నెరవేర్చుకోవాలని ఆయన నిర్ణయించుకున్నారు. ఒకసారి మ్యాచ్ చూసేందుకు నేను నాన్నతో కలిసి మొహాలీ వెళ్లాను. అక్కడి స్టేడియం వాతావరణం చూసిన తర్వాత, 'నా బిడ్డ ఇక్కడే క్రికెట్ నేర్చుకోవాలి' అని అనుకున్నారు నాన్న. ఆ తర్వాత మేమంతా మొహాలీకి మారిపోయాం 'చదువుకుంటూనే మొహాలీ క్రికెట్ అసోసియేషన్ అకాడమీలో చేరాను. ప్రతి రోజు ఉదయం నాలుగు గంటలకు లేచి అకాడమీకి వెళ్లేవాడిని. రెండు గంటల ప్రాక్టీస్ చేసి స్కూల్‌కి వెళ్ళేవాడిని. స్కూల్ నుంచి వచ్చాక మధ్యాహ్నం నాన్న పర్యవేక్షణలో ఒక గంట సాయంత్రం మళ్లీ మూడు గంటలు అకాడమీలో కఠినమైన ప్రాక్టీస్ చేసేవాడిని. అదే నా ఆటతీరుకు పునాది"నా ఆట ఎప్పుడూ నాకంటే పెద్దవాళ్లతోనే ప్రారంభమైంది. పదకొండేళ్లకే అండర్%-%16 జట్టులోకి పదహారేళ్లకే అండర్%-%19 జట్టులోకి ఎంపికయ్యా. ఈ ప్రయాణం నాకు కొత్త సవాళు విసిరింది అదే నన్ను మెంటల్‌గా, టెక్నికల్‌గా తీర్చిదిద్దింది"2018లో జరిగిన అండర్%-%19 ప్రపంచకప్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచాను. అదే నా కెరీర్‌కి టర్నింగ్ పాయింట్. అప్పుడే ఐపీఎల్ వేలం జరగ్గా కోల్‌కతా జట్టు నన్ను రూ.1.8 కోట్లకు కొనుగోలు చేసింది' 'ఆ తర్వాత 2019లో భారత్ వన్డే జట్టులోకి ఎంపికయ్యా. 2020 చివర్లో టెస్టుల్లో కూడా నా డెబ్యూ జరిగింది. అలా ఒక్కో మెట్టుగా నా క్రికెట్ ప్రయాణం ముందుకు సాగింది' 'గెలుపులో మాకంటే ఎక్కువ సంతోషపడేది. ఓటమిలో మాకంటే ఎక్కువ బాధపడేది మా అమ్మే. ఆమె రియాక్షన్ చూసి నాకు ఆటలో మోటివేషన్ రెట్టింపవుతుంది. ఇక మా అక్క సంగతి వేరే. ఆమె నా బెస్ట్ ఫ్రెండ్. నా సీక్రెట్స్ అన్నీ ఆమెకే తెలుసు. 'సాధారణంగా ఆటగాళ్లంతా సింగిల్ డిజిట్ జెర్సీ నంబర్స్ కోరుకుంటారు. కానీ నాకు మాత్రం డబుల్ డిజిట్ 77 వచ్చింది. అయితే సారథిగా నా తొలి టెస్టులోనే మెరుగైన ప్రదర్శన ఇవ్వగానే అందరికీ నా సామర్థ్యంపై నమ్మకం పెరిగింది. ఇక దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ - వాళ్లిద్దరి నైపుణ్యాలు నాలో ఉన్నాయని చెబుతుండటం నాకు మరింత బలాన్నిచ్చింది. అది నాకు మోటివేషన్ కూడా అయిందని అన్నారు.

# పేలవ ఫామ్ కారణంగానే బాబర్ ఆజామ్‌ను తప్పించాం

ఆసియా కప్ 2025 కోసం ఎంపిక చేసిన పాకిస్థాన్ జట్టులో సీనియర్ ఆటగాళ్లు అయిన బాబర్ ఆజామ్, మహమ్మద్ రిజ్వాన్‌లకు చోటు దక్కలేదు. 17 మంది సభ్యులతో కూడిన పాకిస్థాన్ జట్టును ఆదేశ సెలెక్టర్లు ఆదివారం ప్రకటించారు. బాబర్ ఆజామ్, మహమ్మద్ రిజ్వాన్‌లతో పాటు నసీమ్ షాకు కూడా చోటు దక్కలేదు. ఆల్‌రౌండర్ సల్మాన్ అలీ అఘా సారథ్యంలో పాకిస్థాన్ ఆసియా కప్ 2025 బరిలోకి దిగుతోంది. సెప్టెంబర్ 9 నుంచి యూఈఏ వేదికగా టీ20 ఫార్మాట్‌లో ఆసియా కప్ 2025 ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. సెప్టెంబర్ 14న చిరకాల ప్రత్యర్థులైన భారత్, పాకిస్థాన్ మధ్య హైఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది. బాబర్ ఆజామ్, మహమ్మద్ రిజ్వాన్‌పై వేటు వేయడం ఆ దేశ అభిమానులతో పాటు యావత్ క్రికెట్ ప్రపంచాన్ని షాక్‌కు గురి చేసింది. బాబర్ ఆజామ్ గతేడాదిగా ఒక్క టీ20 మ్యాచ్ ఆడలేదు. బాబర్ ఆజామ్‌ను తప్పించడానికి గల కారణాన్ని ఆ జట్టు వైట్ బాల్ ఫార్మాట్ హెడ్ కోచ్ మైక్ హెస్సెన్ తెలిపాడు. జిడ్డు బ్యాటింగ్‌తో పాటు పేలవ ఫామ్ కారణంగానే బాబర్ ఆజామ్‌ను తప్పించినట్లు పేర్కొన్నాడు. బాబర్ ఆజామ్ అద్భుతమైన ఆటగాడు. ఇందులో ఎలాంటి సందేహం లేదు. కానీ తన బ్యాటింగ్‌లో చాలా లోపాలు ఉన్నాయి. వాటిని సరిచేసుకోవాల్సిన అవసరం బాబర్ ఆజామ్‌కు ఉంది. ముఖ్యంగా స్పిన్ బౌలర్లను ఎదుర్కోవడంలో బాబర్ ఆజామ్ తడబడుతున్నాడు. అంతేకాకుండా అతని స్ట్రైక్‌రేట్ కూడా చాలా తక్కువగా ఉంది. టీ20ల్లో స్ట్రైక్ రేట్ చాలా కీలకం. అతను చాలా మెరుగ్వాలి. కఠినంగా ట్రైన్ అవ్వాలి. అతను కూడా బ్యాటింగ్‌ను మెరుగుపర్చుకోవడంపై ఫోకస్ పెట్టాడు. ఆస్ట్రేలియా వేదికగా జరిగే బిగ్ బాష్ లీగ్‌లో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నాడు. ఆ టోర్నీ అతని ఆట మెరుగుపడేందుకు సహాయపడుతుంది. ఆసియా కప్‌కు ఎంపికైన పాకిస్థాన్ జట్టులో మెరుగైన ప్రదర్శన చేసే ఆటగాళ్లు ఉన్నారు. ముఖ్యంగా ఫర్హాన్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. గత మూడు మ్యాచ్‌ల్లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. టీ20ల్లో విజయం సాధించాలంటే రన్ రేట్ కీలకం. భారీ లక్ష్యాన్ని నమోదు చేస్తేనే మ్యాచ్ గెలవగలం'అని మైక్ హెస్సేన్ చెప్పుకొచ్చారు.



# భువనేశ్వర్ కుమార్‌ను ఎంపిక చేయండి

## టీమిండియా మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్

ఆసియా కప్ 2025 బరిలోకి దిగే భారత జట్టును మంగళవారం ప్రకటించే అవకాశం ఉంది. సెప్టెంబర్ 9 నుంచి యూఏఈ వేదికగా టీ20 ఫార్మాట్‌లో ఈ టోర్నీ జరగనుంది. ఈ టోర్నీ కోసం భారత జట్టు ఎంపికపై అజిత్ అగార్కర్ సారథ్యంలోని భారత సెలెక్షన్ కమిటీ కసరత్తులు చేస్తోంది. టీమిండియా స్టార్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లేకపోవడంతో ఏ ఆటగాళ్లకు అవకాశం దక్కుతుందా అనేదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. జస్‌ప్రీత్ బుమ్రా, శుభ్‌మన్ గిల్‌లను ఎంపిక చేయాలని కొందరంటే.. మరికొందరు వెస్టిండీస్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్ నేపథ్యంలో విశ్రాంతి ఇవ్వాలని కామెంట్ చేస్తున్నారు. ఐపీఎల్‌లో సత్తా చాటిన శ్రేయస్ అయ్యర్, సాయి సుదర్శన్‌లను ఎంపిక చేయాలని మరికొందరు కోరుతున్నారు. ఈ క్రమంలో టీమిండియా మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్.. భువనేశ్వర్ కుమార్‌ను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భువనేశ్వర్ కుమార్ మెరుగైన ప్రదర్శన చేశాడని గుర్తు చేశాడు.'ఆసియా కప్ జట్టులోకి భువనేశ్వర్ కుమార్ తీసుకోవాలి. ఎందుకంటే అతను అద్భుతంగా రాణిస్తున్నాడు. టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్లో అతని విఫలమైనప్పటికీ అంతకు ముందు తర్వాత మెరుగ్గా రాణించాడు. ఆ సెమీఫైనల్ తర్వాత భువనేశ్వర్ కుమార్ మళ్లీ టీమిండియాకు ఆడలేదు. కానీ ఐపీఎల్‌లో మెరుగైన ప్రదర్శన చేశాడు. సెలెక్టర్లు అతన్ని ఎందుకు పట్టించుకోవడం లేదో నాకు అర్థం కావడం లేదు. కొత్త బంతితో భువీ అద్భుతంగా బౌలింగ్ చేయగలడు. అతని బౌలింగ్‌ను సీరియస్‌గా చూడాలి.



అప్పుడే అతని సామర్థ్యం అర్థమవుతుంది.'అని శ్రీకాంత్ చెప్పుకొచ్చారు. టీ20 ప్రపంచకప్ 2022 సెమీఫైనల్లో చివరిసారిగా భారత్ తరఫున ఆడిన భువనేశ్వర్ కుమార్..ఇప్పటి వరకు 87 మ్యాచ్‌ల్లో 6.96 ఎకానమీతో 90 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆర్‌సీబీ తరఫున 14 మ్యాచ్‌ల్లో 17 వికెట్లు పడగొట్టాడు. పంజాబ్ కింగ్స్ తరఫున జరిగిన ఫైనల్లో 38 పరుగులిచ్చి రెండు కీలకమైన వికెట్లు తీసాడు. ఓవరాల్‌గా ఐపీఎల్‌లో 190 మ్యాచ్‌లు ఆడి 198 వికెట్లు తీసాడు. అతని రికార్డ్స్‌ను గుర్తు చేసిన క్రిష్ శ్రీకాంత్.. భారత జట్టులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఆసియా కప్ 2025లో ప్రసిధ్ కృష్ణ కంటే సిరాజ్‌కే చోటు దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని శ్రీకాంత్ అన్నారు. 'జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ ఖచ్చితంగా జట్టులో ఉంటారు. మూడో పేసర్‌గా ప్రసిధ్ కృష్ణ కంటే సిరాజ్‌కే చోటు దక్కుతుందనేది నా నమ్మకం. సిరాజ్‌కు పోరాడే తత్వం ఉంది. ప్రసిధ్ ఐపీఎల్‌లో అద్భుతంగా బౌలింగ్ చేశాడు. కానీ అదనపు మీడియం పేసర్‌గా సిరాజ్‌ను తీసుకోవాలి. ప్రస్తుతం సిరాజ్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. నేనైతే సిరాజ్‌నే ఎంచుకుంటా.'అని శ్రీకాంత్ చెప్పుకొచ్చారు.



## ప్రేయసితో సీక్రెట్‌గా ఎంగేజ్‌మెంట్ చేసుకున్న సింగర్ రాహుల్ సిప్లిగంజ్

బిగ్ బాస్ సీజన్ 3 విన్నర్, ఆర్ఆర్ఆర్‌లోని 'నాటు నాటు' పాటతో ఆస్కార్ విజేతగా నిలిచిన రాహుల్ సిప్లిగంజ్ తన ప్రేయసి హరిణి రెడ్డితో నిశ్చితార్థం చేసుకున్నాడు. ప్రస్తుతం వీరి ఎంగేజ్‌మెంట్ తాలూకు ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. నిన్న వీరి ఎంగేజ్‌మెంట్ హైదరాబాద్‌లో కొంతమంది అత్యంత సన్నిహితుల సమక్షంలో జరిగినట్టు సమాచారం. అయితే, రాహుల్ సిప్లిగంజ్ ప్రతి చిన్న విషయాన్ని కూడా అభిమానులతో షేర్ చేసుకుంటూ ఉంటాడు. కానీ, తన జీవితంలో ఇంత ముఖ్యమైన వేడుకను మాత్రం చాలా సీక్రెట్‌గానే ఉంచడం హాట్ టాపిక్‌గా మారింది. రాహుల్ కానీ, అతని కుటుంబ సభ్యులెవరూ కూడా ఈ ఎంగేజ్‌మెంట్ ఫొటోలను అధికారికంగా విడుదల చేయలేదు. కానీ సోషల్ మీడియాలో మాత్రం బాగా వైరల్‌గా మారాయి. దీంతో పలువురు అభిమానులు, నెటిజన్లు రాహుల్ సిప్లిగంజ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.కాగా, రాహుల్‌కు కాబోయే అర్ధాంగి హరిణి రెడ్డి గురించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. నిశ్చితార్థం సందర్భంగా రాహుల్– హరిణి రెడ్డి కలర్ ఫుల్ డ్రెస్సుల్లో మెరిసిపోయారు. మొత్తానికి ఈ జంట చూడముచ్చటగా ఉందంటూ  అభిమానులు అభిప్రాయపడుతున్నారు. అలాగే తన పెళ్లిపై రాహుల్ అధికారిక ప్రకటన కోసం కూడా ఆయన ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.ఇదిలా ఉంటే... నాటు నాటు పాటతో ఆస్కార్ అవార్డ్ అందుకున్న రాహుల్ సిప్లిగంజ్‌కి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కోటి రూపాయల చెక్‌ని అందించిన విషయం తెలిసిందే.

## కన్నడ భామ ఖాతాలో మరో క్రేజీ ప్రాజెక్టు

బీర్బల్ మూవీతో కెరీర్ ను స్టార్ట్ చేసిన రుక్మిణి వసంత్, సప్త సాగరాలు దాటి సైడ్ ఎ, సైడ్ బి సినిమాలతో విపరీతమైన క్రేజ్ ను సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం కన్నడ, తమిళ, తెలుగు భాషల్లో నటిస్తూ భారీ డిమాండ్ ఉన్న టాలెంటెడ్ హీరోయిన్లలో ఒకరిగా రుక్మిణి ఎదిగారు. విజయ్ సేతుపతి సరసన ఏస్ సినిమాలో నటించి కోలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన రుక్మిణి రీసెంట్ గానే కాంతార చాప్టర్1 షూటింగ్ లో జాయిన్ అయ్యారు.కాంతార1 తో పాటూ శివ కార్తికేయన్ తో కలిసి రుక్మిణి ఓ సినిమా చేస్తున్నారు. అది కాకుండా మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో కూడా రుక్మిణి హీరోయిన్ గా నటించనున్నారు. అయితే ఇప్పుడు మరో భారీ ప్రాజెక్టులో రుక్మిణి చోటు దక్కించుకుందనే విషయం ఆమెను మరోసారి వార్తల్లో నిలిపింది.అదే యష్ హీరోగా వస్తోన్న టాక్సిక్. కెజిఎఫ్ ఫ్రాంచైజ్ సినిమాల తర్వాత యష్ చేస్తున్న సినిమానే టాక్సిక్. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలున్నాయి. టాక్సిక్ కోసం ఇప్పటికే పలు భాషల నుంచి స్టార్లను తీసుకోగా ఇప్పుడు కన్నడ ఇండస్ట్రీ నుంచి రుక్మిణి కూడా తోడైనట్టు తెలుస్తోంది. కియారా అద్వానీ, నయనతార, హుమా ఖురేషి, తారా సుతారియా లాంటి భారీ తారాగణంతో పాటూ రుక్మిణి స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు.టాక్సిక్ లో రుక్మిణి నటిస్తుందనే విషయాన్ని మేకర్స్ ఇంకా అధికారికంగా అనౌన్స్ చేయకపోయినప్పటికీ ఇప్పటికే ఈ సినిమా కోసం రుక్మిణి పలు షెడ్యూళ్ల షూటింగ్ ను కూడా పూర్తి చేశారని శాండిల్‌వుడ్ వర్గాల నుంచి లీకులందుతున్నాయి. ఇంగ్లీష్, కన్నడ భాషల్లో సమాంతరంగా తెరకెక్కుతున్న టాక్సిక్ సినిమా వచ్చే ఏడాది మార్చి 19న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.



## రావు బహదూర్ టీజర్.. 'మహా' అద్భుతం..!

ఏదైనా సినిమా మీద ఆడియన్స్ లో ఇంట్రెస్ట్ ని క్రియేట్ చేసేదే టీజర్. ఫస్ట్ లుక్ టీజర్ తోనే ఆడియన్స్ ని ఎగ్జైట్ అయ్యేలా చేస్తే సినిమా కోసం వాళ్లే ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసేలా వెయిట్ చేస్తారు. ఐతే కమర్షియల్ సినిమాల్లో ఈ లెక్కలు ఎలా ఉన్నా ఒక ఎక్స్ పెరిమెంట్ సినిమాకు మాత్రం టీజరే మ్యాజిక్ చేస్తుంది. అలా ఆడియన్స్ ని ఎంగేజ్ చేసేలా వచ్చిన టీజర్ రావు బహదూర్. వెంకటేష్ మహా డైరెక్షన్ లో సత్యదేవ్ నటిస్తున్న ఈ సినిమా టీజర్ రిలీజైంది. ఈ టీజర్ చూస్తేనే ఎప్పుడెప్పుడు సినిమా చూసేద్దామా అన్నంత ఎగ్జైట్మెంట్ కలిగింది. ఇంతకీ టీజర్ విషయానికి వస్తే ఒక పెద్ద బంగ్లా.. అందులో ఒక వింత మనిషి.. అనుమానం పెనుభూతం అంటూ అతను ఒక కథ చెబుతుంటాడు. ఆ విజువల్స్, ఆ టేకింగ్, ఆ అప్పియరెన్స్ అంతా ఒక కొత్త క్రియేషన్ లా అనిపిస్తుంది. కేరాఫ్ కంచెరపాలెం నుంచి వెంకటేష్ మహా మీద అంచనాలు పెరిగాయి. నెక్స్ట్ ఉమామహేశ్వర ఉగ్రరూపస్య సినిమా కూడా ఇంప్రెస్ చేసింది. ఇప్పుడు ఆ డైరెక్టర్ మహా అద్భుతంగా చేస్తున్న సినిమా రావు బహదూర్. ఈ సినిమాలో సత్యదేవ్ డిఫరెంట్ క్యారెక్టరైజేషన్ కూడా తన వర్సటాలిటీ చూపించేలా ఉంది.వెంకటేష్ మహా ఉగ్రరూపస్య.. రావు బహదూర్ సినిమాను %+వీదీ% ప్రొడక్షన్స్ బ్యానర్ లో సూపర్ స్టార్ మహేష్ బాబు సమర్పిస్తున్నారు. శ్రీ చక్రాస్ ఎంటర్టైన్మెంట్, %ూయా% మూవీస్ లో చింతా గోపాలకృష్ణా రెడ్డి, అనురాగ్ రెడ్డ్యి, శరత్ చద్ర ఈ సినిమా నిర్మిస్తున్నారు. సినిమాలో సత్యదేవ్ కి జతగా దీప థామస్ నటిస్తుంది. మరి టీజర్ తో ఇంప్రెస్ చేసిన ఈ సినిమా వెండితెర మీద ఎలాంటి అద్భుతాలు చేస్తుందో చూడాలి. సత్యదేవ్ తో వెంకటేష్ మహా ఉమామహేశ్వర ఉగ్రరూపస్య సినిమా చేశాడు. ఆ సినిమా తర్వాత మళ్లీ వెంకటేష్ మహా రావు బహదూర్ చేస్తున్నాడు. ఈమధ్యనే కింగ్ డం సినిమాలో శివ రోల్ లో తన నటనతో మెప్పించాడు సత్యదేవ్. మంచి టాలెంట్ ఉన్న ఈ నటుడికి ఒక మంచి సినిమా పడితే బాగుంటుంది అనుకుంటున్న టైం లో రావు బహదూర్ టీజర్ షాక్ ఇచ్చింది.



## అడ్డాల శ్రీకాంత్ తో.. అబ్బవరం కిరణ్..!



టాలీవుడ్ యంగ్ హీరోల్లో కిరణ్ అబ్బవరం నూతన ఉత్సాహంతో సినిమాలు చేస్తున్నాడు. ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా వచ్చిన కిరణ్ అబ్బవరం తన సత్తా చాటుతున్నాడు. అఫ్కోర్స్ కెరీర్ లో ఎత్తు పల్లాలు కామనే కానీ హీరోగా ఒక ఐడెంటిటీ సంపాదించడంలో సక్సెస్ అయ్యాడు. క ముందు వరకు కిరణ్ పని అయిపోయింది అనుకున్న వారికి క తో షాక్ ఇచ్చాడు. నెక్స్ట్ దిల్ రూబా టార్గెట్ మిస్ అయినా మళ్లీ కె ర్యాంప్ తో హిట్ టార్గెట్ పెట్టుకున్నాడు. కిరణ్ అబ్బవరం కె ర్యాంప్ నుంచి రీసెంట్ గా వచ్చిన టీజర్ కూడా ఇంప్రెస్ చేసింది.

ఇదిలాఉంటే కిరణ్ అబ్బవరం ఒక క్రేజీ కాంబినేషన్ ని సెట్ చేసుకున్నట్టు తెలుస్తుంది. నెక్స్ట్ అతను ఒక పాపులర్ డైరెక్టర్ తో సినిమా చేస్తున్నాడట. అతను ఎవరో కాదు శ్రీకాంత్ అడ్డాల. కొత్త బంగారు లోకం సినిమాతో తొలి సినిమాతోనే బ్లాక్ బస్టర్ కొట్టాడు శ్రీకాంత్ అడ్డాల. అతను లాస్ట్ ఇయర్ పెదకాపు అంటూ ఒక అటెంప్ట్ చేశాడు. కానీ ఆ సినిమా పెద్దగా వర్క్ అవుట్ కాలేదు.పెదకాపు సక్సెస్ అయ్యుంటే సీన్ వేరేలా ఉండేది కానీ అది ఫ్లాప్ అవ్వడంతో డైలమాలో పడ్డాడు శ్రీకాంత్ అడ్డాల. ఐతే రీసెంట్ గా అతను కిరణ్ అబ్బవరంకు ఒక స్టోరీ చెప్పాడట. ఆ కథ కిరణ్ కి నచ్చడంతో ప్రాజెక్ట్ కి ఓకే చెప్పారట. ఈ సినిమాలో రానా కూడా ఇన్వాల్వ్ అవుతున్నట్టు తెలుస్తుంది. ఈ సినిమాను రానా కో ప్రొడ్యూస్ చేస్తున్నారని టాక్. సో శ్రీకాంత్ అడ్డాల తో కిరణ్ అబ్బవరం సినిమా సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుందని చెప్పొచ్చు.

## ఒకే ఈవెంట్‌లో మెరిసిన విజయ్–రష్మిక..

అమెరికాలోని న్యూయార్క్‌లో నిర్వహించిన వార్షిక 'ఇండియా డే పరేడ్' ఘనంగా జరిగింది. భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జాతీయ ఉత్సవాలుగా జరుపుకునే క్రమంలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ ప్రతి ఏటా ఈ పరేడ్‌ను నిర్వహిస్తోంది. భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత కాన్సులేట్ ఆధ్వర్యంలో అమెరికాలో అతిపెద్ద భారతీయ పరేడ్ అయిన 'ఇండియా డే పరేడ్'ను ఈసారి కూడా అంతే ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు వేలాదిమంది భారతీయ అమెరికన్లు హాజరయ్యారు. ప్రముఖ సినీతారలు రష్మిక మందన్న, విజయ్ దేవరకొండ ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా హాజరై పరేడ్‌కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కొన్ని రోజులుగా ఈ జంట రిలేషన్‌లో ఉందంటూ పుకార్లు చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విజయ్–రష్మిక తాలూకు న్యూయార్క్ పరేడ్ ఫొటోలు, వీడియోలు ఇప్పుడు మరోసారి నెట్టింట వైరల్ అవుతున్నాయి.ఇక, ఈ జంట 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' వంటి చిత్రాల్లో కలిసి నటించిన విషయం తెలిసిందే. అయితే, త్వరలోనే రష్మిక, విజయ్ హీరోహీరోయిన్లుగా మరో మూవీ తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది.



## హే భగవాన్ గ్లింప్స్.. నవ్వించడానికి

ముందు షార్ట్ ఫిలింస్ లో ఆ తర్వాత సినిమాల్లో సైడ్ రోల్స్ చేస్తూ వచ్చిన సుహాస్ ఈమధ్య లీడ్ రోల్ సినిమాలు చేస్తూ సక్సెస్ ఫుల్ కెరీర్ కొనసాగిస్తున్నాడు. లో బడ్జెట్ సినిమాలే అయినా మంచి కంటెంట్ తో వస్తున్న సుహాస్ సినిమాలు మంచి సక్సెస్ అందుకుంటున్నాయి. అఫ్కోర్స్ ఫ్లాపులు కూడా ఉన్నాయి. కానీ వాటిని సుహాస్ బ్యాలెన్స్ చేస్తున్న తీరు బాగుంది. ఈమధ్యనే ఓ భామ అయ్యో రామ సినిమాతో వచ్చిన సుహాస్ లేటెస్ట్ గా హే భగవాన్ అంటూ వస్తున్నాడు. సుహాస్ అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్.. హే భగవాన్ సినిమా టైటిల్ గ్లింప్స్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ సినిమాను త్రిషూల్ విజనరీ స్టూడియోస్ బ్యానర్ లో బి. నరేంద్ర రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ మూవీని గోపీ అచర డైరెక్ట్ చేస్తున్నారు. సుహాస్ తో అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ లో నటించిన సుహాని నాగరం ఈ సినిమాలో సుహాస్ తో జత కడుతుంది. ఇక గ్లింప్స్ విషయానికి వస్తే సుహాస్ ఫ్యామిలీ ఒక బిజినెస్ చేస్తుంది. ఆ బిజినెస్ ఏంటన్నది చెప్పకుండా హీరోయిన్ ని పడేస్తాడు. తీరా హీరోయిన్ కి ఆ బిజినెస్ గురించి తెలిసి హీరోని అడుగుతుంది. ఇంతకీ ఆ బిజినెస్ ఏంటి.. ఇలాంటి బిజినెస్ కూడా చేస్తారా అని హీరోయిన్ ఎందుకు అడిగింది. బిజినెస్ గురించి అడిగితే సుహాస్ తండ్రి అదే మన వీకే నరేష్ చెప్పను బ్రదర్ అని ఎందుకు అన్నాడు. ఈ వివరాలన్నీ తెలియాలంటే హే భగవాన్ చూడాల్సిందే.



Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656